

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 26 | అక్టోబర్ | 2025 | పేజీలు : 20


## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి

భక్తులతో కిక్కిరిసిపోయిన ఊకల్ నాగేంద్ర స్వామి ఆలయం

పుట్టలో పాలు పోసి పూజలు చేసిన భక్తులు



2 లో



2 లో

## ఇదేం వైద్యం

ఎంజీఎం పిల్లల వార్డులో దయనీయ స్థితి

ఇద్దరు పసికందులకు ఒకటే ఆక్సిజన్ సిలండర్

# కన్నుల పండుగలా కార్తీక దీపోత్సవం

### ప్రతి దేవాలయం దీపాలతో అలంకరించాలి

### మంత్రి కొండా సురేఖ



సూర్య ఉమ్మడి బ్యూరో వరంగల్, అక్టోబర్ 25, మేజర్ న్యూస్: కార్తీక దీపోత్సవాన్ని కన్నుల పండగలా నిర్వహించాలని, రాష్ట్రంలోని ప్రతి దేవాలయం దీపాలతో అలంకరించాలని ఎండోమెంటు ఉన్నతాధికారులను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. కార్తీక దీపోత్సవం అక్టోబర్ 22 నుండి నవంబర్19 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో ఎండోమెంటు ఉన్నతాధికారులు శైలజ రామయ్యర్, హరీష్, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంటు మిగతా 2లో..








**Balaji Institute of Technology & Science**

**(AUTONOMOUS)**

BITS AUTONOMOUS — ISO 9001:2015 Certd. Inst. — Estd.: 2001

Accredited by NBA (UG: CE,EEE,ME,ECE&CSE) & NAAC A+ grade

Laknepally, NARSAMPET, Warangal : 9866078590, 9866050044

**SPOT ADMISSIONS – M.Tech - I Year**

A few seats are available in M.Tech (CSE) Course. Interested eligible candidates may attend for Spot admissions on 01.11.2025 at 11.00am along with all original certificates,2 sets of xerox copies, Tuition fee Rs.60,000/- and necessary fees.

Admissions will be made as per guidelines issued by Convenor TGPGCET-2025.

Sd/- Chairman

**ST.PETER'S INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES**

**(Autonomous)**

VIDYANAGAR, HANUMAKONDA, HANUMAKONDA DIST, TS - 506001

Approved by PCI, New Delhi and Govt. of Telangana

Affiliated to Kakatiya University

Email:spipswgl@gmail.com,Website:www.stpeters.co.in, Mobile: 9000001196

**SPOT ADMISSIONS FOR PHARM.D AND B.PHARMACY - 2025-26**

nterested candidates may attend with all original certificates and necessary fee for Spot dmissions on 27th October, 2025 during office hours in our Institution against the ancellations and left over vacancies in PharmD and B.Pharmacy for the year 2025-26.

pot admissions will be conducted as per the guidelines prescribed by the Convenor, GEAPCET (B) -2025 (Admissions) and are subject to the ratification by the competent uthority.

*Correspondent*

## మద్యం షాపుల దరఖాస్తు ఫీజు

# రూ. 55 కోట్ల 89 లక్షలు

**59 మద్యం దుకాణాలకు 1,863 దరఖాస్తులు**

**అత్యధికంగా ములుగు మల్లంపల్లి షాపుకు 77 దరఖాస్తులు**

**ముగిసిన మద్యం షాపుల దరఖాస్తుల ప్రక్రియ**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 25 మేజర్ న్యూస్: మద్యం షాపుల దరఖాస్తు ఫీజు రూ. 55 కోట్ల 89 లక్షల ఆదాయం ప్రభుత్వానికి సమకూరిందని 2025 27 సంవత్సరాలకు గాను ఏ4 మద్యం షాపుల దరఖాస్తు ప్రక్రియ ఈనెల 23 తోముగిసిందనిజిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి ఎక్సైజ్ యూనిట్ లోని మొత్తం (59) మద్యం దుకాణాలకు గాను 1,863 దరఖాస్తులు రావడం జరిగిందని దరఖాస్తు ఫీజు రూపంలో 55 కోట్ల 89 లక్షల ఆదాయం వచ్చిందని భూపాలపల్లి ఎక్సైజ్ యూనిట్ లో అత్యధికంగా ములుగు మల్లంపల్లి మండలం మద్యం షాపుకు 77 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ఈనెల 27 సోమవారం మద్యం షాపుల కేటాయింపుకు సంబంధించిన లాటరీ ప్రక్రియను భూపాలపల్లి పట్టణంలోని, మంజూరు నగర్ లోని ఇల్లందు క్లబ్ హౌస్ ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ రాహుల్ శర్మ సమక్షంలో ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎక్సైజ్ యూనిట్ లో మద్యం షాపులకు దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులు ఆథరైజ్డ్ రెప్రెసెంటేటివ్స్ దరఖాస్తుదారులు ఆథరైజ్డ్ రెప్రెసెంటేటివ్స్ ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి మద్యం దుకాణానికి దరఖాస్తు చేసిన సమయంలో వారికి ఇచ్చిన రసీదు ఎంట్రీ పాసు ఒరిజినల్ ను వెంట తెచ్చు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## రామప్ప శిల్పకళా నైపుణ్యం అద్భుతం

**త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ**



వెంకటాపూర్(రామప్ప) అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : రామప్పలోని ప్రతి శిల్పం ఆ నాడు నిర్మించిన కాకతీయుల కళ నైపుణ్యానికి అద్దం పడుతుందని త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ పేర్కొన్నారు. వరంగల్ లో ఉన్న పర్యాటక క్షేత్రాలను వీక్షించడానికి రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ దంపతులు హన్మకొండ, నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ కు విచ్చేసినారు . ముందుగా వారికి ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ హెచ్ఆర్డి శ్రీ సి. ప్రభాకర్ పుష్ప గుచ్చముతో ఆహ్వానం పలికారు . అనంతరం ములుగు జిల్లాలోని వెంకటపురంలోని పాలంపేట గ్రామములోని రామప్ప దేవాలయాన్ని త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సందర్శించారు . ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పూజారులు వారిచే శ్రీ రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం గైడ్ రామప్ప చరిత్రను వివరించారు. చైర్మన్ హేమంత్ వర్మ మాట్లాడుతూ రామప్ప శిల్పాలలో కళాత్మక వైభవం ఉట్టిపడుతున్నట్లు నిర్మించారని అన్నారు . యునెస్కో గౌరవం దక్కిన రామప్ప రాతిపై చెక్కిన ఇక్కడి శిల్పాల్లో జీవకళ ఉట్టిపడుతోందని పేర్కొన్నారు. చరిత్ర భవిష్యత్ తరాలకు ఎన్నో అంశాలను తెలియజేస్తుందని చెప్పారు. జీవకళ ఉన్న శిల్పకళాకృతులకు మరో రూపమే రామప్ప అని కితాబు నిచ్చారు. ఎంతో ఘన చరిత్ర గల రామప్పను సందర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం



లక్నవరం సస్పెన్షన్ వంతెన పై విహరిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డి .ఈ ఆపరేషన్ ములుగు పులుసం నాగేశ్వర్ రావు, ఏడిఈ వేణు గోపాల్ , విజిలెన్స్ ఎస్ఐ పురుషోత్తం, ఏ.ఈ రమేష్, కిషోర్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగలా

# కార్తీక దీపోత్సవం

మొదటి పేజీ తరువాయి..

కమిషనర్లు, ఈవోలతో శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని దేవాలయాల ఈవోలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కార్తీక మాసం హిందూ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైనదని గుర్తు చేశారు. కార్తీక మాసంలో దీపాలను వెలిగించడం చాలా శుభప్రదంగా ఉంటుందని అన్నారు. సామూహిక కార్తీక దీపోత్సవం అంటే అందరూ కలిసి దేవాలయ ప్రాంగణములో దీపాలను వెలిగించి భక్తి భావంతో పూజలు చేయాలని గుర్తు చేశారు. గతంలో నిర్వహించినట్లుగా ఈ సంవత్సరం కూడా సామూహిక కార్తీక దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించుటకు దేవాదాయ శాఖ చేసే ఏర్పాట్లను మంత్రికి అధికారులు వివరించారు. ప్రతిరోజు సామూహిక కార్తీక దీపోత్సవం సాయంత్రం 6 గంటల నుండి జరపాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనెతో పాటుగా పసుపు కుంకుమ తాంబూలాలను మహిళా భక్తులకు అందచేస్తున్నట్టు వివరించారు. కార్తీక సోమవారం నాడు సామూహిక కార్తీక దీపోత్సవంలో పాల్గొనే భక్తులకు పైన పేర్కొన్న వస్తువులతో పాటు కుంకుమ, పసుపు, ఆకులు, వక్కలు, ఏదైనా పండు, కనుము ప్రధాన దేవాలయలలో భక్తులకు ఇస్తున్నట్టు తెలిపారు. సామూహిక కార్తీక దీపోత్సవంలో భక్తులు దీపాలు ఒదలటానికి అవసరమైనచోట తాత్కాలిక వాటర్ పాండ్స్ కూడా ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. నదీ పరివాహక ప్రాంతాలలోని దేవాలయాలలో నది హారతి నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సంవత్సరం సామూహిక కార్తీక దీపోత్సవంలో భాగంగా భక్తుల కొరకై బ్రహ్మశ్రీ నాగఫణిశర్మ, శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గార్లచే ప్రముఖ దేవాలయములలో ప్రవచనాలతో పాటుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎక్కడైతే ఎక్కువ సంఖ్యలో భక్తులు వస్తారో అక్కడ స్థానికంగా రెవెన్యూ, పోలీసు, ట్రాఫిక్ విభాగాల సాయంతో చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ ఆదేశించారు. మహిళలు, ఇతర భక్తులకు మంచి నీటి వసతి నిర్వహించాలన్నారు. శానిటేషన్ వర్కర్స్ సేవలు వినియోగించుకోని ఆలయ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరం బాగా చేశారని మంత్రి ఎండోమెంటు శాఖ ఉన్నతాధికారులు, ఈవోలకు కితాబు ఇచ్చారు. అయితే, చిన్న చిన్న ఇబ్బందులు జరిగాయని, ఈసారి అవి జరగకుండా



చూసుకోవాలన్నారు. గత అనుభవాల ఆధారంగా ముందుకు వెళ్ళాలన్నారు. ఈ దఫా కుంకుమ అర్చన కార్యక్రమం మంచిగా నిర్వహించాలన్నారు. మహిళలకు ఇదొక సెంటిమెంటుగా ఉంటుందని మంత్రి వివరించారు. అందుకే పసుపు, కుంకుమ నిర్వహణ ప్రతి టెంపుల్‌లో నిర్వహించాలన్నారు. తక్కువ టైం ఉన్నందున అందరూ చాలా అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. ఎక్కువ మంది హాజరు అయ్యేలా ఎంత ఎక్కువ మంది వచ్చినా ఏర్పాటు సమగ్రంగా ఉండాలని అందుకు తగిన ప్రచారం చేయాలని సూచన చేశారు. నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఆలయాల్లో నదీ హారతి నిర్వహించాలన్నారు. కార్తీక దీపం ఎప్పుడు ముట్టించాలో కొన్ని సాంప్రదాయాలున్నాయని వాటి ప్రకారం మందుకు వెళ్ళాలని సూచించారు. దీపాలు ముట్టించడంలో ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి టెంపుల్‌లో లైటింగ్ పక్కాగా ఉండాలన్నారు. ప్రవచనాలు చెప్పేటప్పుడు కూడా ఏర్పాట్లు చూడాలన్నారు. భజనమండలి, సాంప్రదాయ నాట్య మండలి సంఘాలను ఉపయోగించుకోవాలన్నారు. ఆధ్యాత్మిక కోణంలో ఈ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. టూరిజం డిపార్టుమెంటు సహకారంతో కల్చరల్ కార్యక్రమాలు ఘనంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు కూడా ఏదో ఒక రోజు పాల్గొనే విధంగా ఆదేశాలు ఇవ్వాలని మంత్రి ఎండోమెంటు అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ హరీష్, అడిషనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఇదేం వైద్యం

**తల్లిదండ్రులే ఆక్సిజన్ సిలండర్ ను తీసుకొని వైద్య పరీక్ష లకు వెళ్లుతున్న వైనం సామాజిక మాధ్యమాలలో వైరల్**

వరంగల్, అక్టోబర్ 25, మేజర్ న్యూస్: ఇదేం వైద్యం ఎంజిఎంలో ఇద్దరు చిన్నారులకు ఒకే ఆక్సిజన్ సిలండర్ ఉపయోగిస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో వైరల్ అయినాయి. ఒకే ఆక్సిజన్ సిలండర్ ను ఇద్దరికి ఒకే సారి ఉపయోగిస్తున్నారు. పేషెంట్ల ను తరలించేందుకు కేర్ టేకర్ లేకపోవడంతో కుటుంబ సభ్యులే ఇద్దరు చిన్నారులకు ఆక్సిజన్ సిలండర్ తో తరలిస్తున్నారు. పిల్లల పరిస్థితి విషమంగా ఉండటంతో తల్లిదండ్రులే సిలిండర్ ను తీసుకొని వైద్య పరీక్ష లకు తీసుక వెళ్లుతున్నట్లు వారు తెలిపారు .



## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి

గీసుగొండ అక్టోబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య)నాగుల చవితి వేడుకలు ఊకల్ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.నాగుల చవితిని పురస్కరించుకొని గీసుగొండ మండలంలోని ప్రసిద్ధమైన శ్రీవల్లి దేవసేన సమేత నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ సముద్రాల సుదర్శనాచార్యులు మాట్లాడుతూ ఉదయం నుంచే స్వామివారికి పలు రకాల అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించి,గజమాల బంతిపూలతో ప్రత్యేకంగా అలంకరించినట్లు తెలిపారు.41 రోజులు మండల దీక్షలు చేపట్టిన దీక్షాపరులు పంచామృత కావడులతో మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా వచ్చి స్వామివారికి కావడి సమర్పించారని,సమర్పించిన పంచామృతాలతో సుబ్రహ్మణ్యేశ్వరుని అభిషేకించినట్లు తెలిపారు.మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పుట్టలో పాలు పోసి మొక్కలు చెల్లించుకున్నారని తెలిపారు.సంతాన,వివాహ,ఉద్యోగ సమస్యలు ఉన్నవారు స్వామి వారిని దర్శిస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు.

# కోటగుళ్ళ లో ఘనంగా నాగుల చవితి వేడుకలు

### నాగేంద్ర స్వామికి పంచామృతాలతో అభిషేకం
### భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన మహిళలు
### భారీగా తరలివచ్చిన భక్తజనం

గణపురం,అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత





గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శనివారం నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు అనంతరం ఆలయ ప్రాంగణంలోని నాగేంద్ర స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నాగదేవుని పుట్ట వద్ద పాలు పోసి దీపాలను వెలిగించారు. కార్తీక మాస నాగుల చవితి కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజలు నిర్వహించిన భక్తులకు ఆలయ అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.





# ఆరుగాలం శ్రమ వర్షార్పణం

### వర్షానికి దెబ్బతిన్న వరి, పత్తి పంట
### పొట్ట దశలో రైతుల పొట్ట కొడుతున్న వానలు



మల్హార్, అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : ఆరుగాలం కష్టపడి పండించిన వరి, పత్తి పంట చేతికందకుండా వర్షార్పణం అవుతుంది. పంట చేతికి అందే దశలో వాయుగుండం ప్రబావం వల్ల కురుస్తున్న వర్షాలకు రైతులు లబోదిబోమంటున్నారు. భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరి, పత్తి సాగు చేసిన రైతులకు పంట చేతికి అందుతుందన్న దశలో తీరని నష్టాన్ని చేకూర్చాయి. మండల కేంద్రమైన తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్ల, వల్లెంకుంట, ఎడ్లపల్లి, రుద్రారం, చిన్నతూండ్ల, అన్సాన్ పల్లి, నాచారం, కొండంపేట తదితర గ్రామాల్లోని వరి, పత్తి సాగు రైతులకు నష్టాన్ని మిగిల్చింది. వరి పొట్ట దశలో ఒక పక్కకు ఒరిగి పడిపోగ, పత్తి ఏరే దశలో వర్షార్పణం అయ్యి నల్లబారుతున్న పరిస్థితి నెలకొంది. వేలాది రూపాయలు పంటలకు పెట్టుబడులు పెట్టి చేతికి అందుతుందన్న దశలో పంట నష్టం వాటిల్లడంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తమను ప్రభుత్వం ఆదుకుని నష్టపరిహారం చెల్లించాలని పలువురు రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.





# ఎమ్ఎల్ఎస్ పాయింట్ కు తాళం

### కలెక్టర్ అగ్రహం

వర్ధన్నపేట అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని పౌర సరఫ రాల ఎమ్ఎస్ఎల్ఎస్ పాయింట్ను శనివారం పరిశీలిందుకువచ్చిన జిల్లా కలెక్టర్ సత్య శారదకు ఎమ్ఎస్ఎల్ఎస్ పాయింట్కు తాళం వేసి ఉండడంతో పౌర సరఫరాల అధికారిణి సంధ్యారాణికి కలెక్టర్ సత్య శారద ఫోన్ చేసి అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే తనీఖి చేసి రిపోర్టు అందజేయాలని అదేశించడంతో పౌర సరఫరాల అధికారిణి సంధ్యారాణి ట్రైని డిప్యూటి కలెక్టర్ శృతి వర్షినితో కలిసి వర్ధన్నపేట పౌర సరఫరాల ఎమ్ఎల్ఎస్ పాయింట్ గిడ్డంగి తాళం తీసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్టాక్ రి జిస్టర్ను, గోదంలోని బియ్యం నిల్వ వివరాలను క్షుణంగా తనిఖీ చేశారు. ఈ ఘటనపై పూర్తి నివేదికను కలెక్టర్కు సమర్పించనున్నట్లు వారు తెలిపారు. నిర్లక్ష్యంపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తాసిల్దార్ విజయసాగర్, ఎమ్ఎల్ఎస్ పాయింట్ గిడ్డంగి ఇన్చార్జి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళ ను సందర్శించిన ఇంగ్లండ్ దేశస్థులు



గణపురం,అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను శనివారం ఇంగ్లాండ్ దేశానికి చెందిన దంపతులు మిచెల్ రిచర్డ్, ఎలిజబెత్ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్రను శిల్పకళ నైపుణ్యాన్ని రామప్ప గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. అనంతరం ఇంగ్లాండ్ దేశస్థులు ఆలయ శిల్ప సంపదను ఆలయ ప్రాంగణంలోని శివ ద్వారా పాలక విగ్రహాలను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. కోటగుళ్ల శిల్ప సంపద ఎంతో అద్భుతమని వారు ఈసందర్భంగా అన్నారు.



# పల్లెలకు కదిలిన విద్యార్థి యువజన సంఘాలు


సోమవారం | 20 | అక్టోబర్ | 2025 సూర్య

పట్టణాలకే పరిమితం అయిన విద్యార్థి సంఘాలు

ప్రభుత్వ బడుల సమస్యలను లేవనెత్తేది ఎవరు?

ప్రయివేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ ని ప్రశ్నించేది ఎవరు ?

మండలంలో 2017 కి ముందు ఉన్న విద్యార్థి ఉద్యమాలు

ఆ తరువాత కనుమరుగు

సమస్యలు చెప్పుకోవడానికి ఎవరు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

సమస్యలతో మగ్గుతున్న పాఠశాలలు





**సూర్య కథనానికి స్పందన**

**మండల కేంద్రంలోని పాఠశాలలను సందర్శించిన విద్యార్థి యువజన నాయకులు**

**విద్యార్థి సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లిన నాయకులు**

**ఎం జె పి కస్తూర్బా వసతి గృహాలలో బస చేస్తానన్న ఎంపీడీవో**

**విద్యార్థుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తా**

**విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న ఎంపీడీవో**

**సూర్య పత్రికకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు**

కమలాపూర్ అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : పట్టణాలకే పరిమితమైన విద్యార్థి సంఘాలు అనే శీర్షిక సూర్య దినపత్రికలో ప్రచురితమైంది. సూర్య వార్తకు స్పందించిన విద్యార్థి యువజన సంఘాల నాయకులు దూడ శ్రీకాంత్, ఈటెల జనసేన నాయకులు గాజుల అవినాష్, అంబేద్కర్ యువజన సంఘం మండలం ప్రధాన కార్యదర్శి కొలుగురి రాము మండల కేంద్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థల వసతి గృహాలను శనివారం సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. నాన్ టీచింగ్ స్టాఫ్ తక్కువ సంఖ్యలో ఉన్నారని వారి సంఖ్యను పెంచేలా చూడాలని,ప్రహరీ గోడ ఎత్తును పెంచాలని విద్యార్థులు కోరినట్లు తెలిపారు. పడుకోవడానికి సరిపడ దార్మెంటరీ లేక విద్యార్థులు తెచ్చుకున్న దుప్పట్లు వేసుకుని పడుకుంటున్నట్లు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ మోడల్ స్కూల్ లో కొన్ని నెలల నుండి బాత్ రూం లు నీటి వసతి సరిగా లేక పూర్తిగా వాడకంలో లేకుండా పోయాయని అన్నారు. పాఠశాల ముందు బయట వ్యక్తులు ద్విచక్ర వాహనాలతో హారన్ లు ఇస్తూ భయాందోళనకు గురి చేసేలా వ్యవహరిస్తున్నారని దాన్ని అరికట్టాలని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. పదవ తరగతి విద్యార్థులు ఎవరు కూడా మానసిక ఒత్తిడికి గురికావొద్దని పరీక్షలలో పాస్ , ఫెయిల్ అనేది జీవితాన్ని నిర్దేశించేది కాదని మనలో ఉన్న నైపుణ్యమే మనల్ని ఉన్నత శిఖరాలకు చేరుస్తాయని ఆత్మహత్య అనే విషయమే విద్యార్థుల మనుసులో రావద్దని మీకు అండగా మేము ఉంటామని మనోధైర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. అనంతరం ఎంపీడీవో గుండె బాబు ను కలిసి వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను వివరించడం జరిగిందన్నారు. స్పందించిన ఎంపీడీవో గుండె బాబు త్వరలోనే వసతి గృహాలలో బస చేసి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాట్ల రాజేష్,పిల్లి వినయ్, కొలుగూరి హవిష్, శనిగరపు దినేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్. జాబితా పకడ్బందిగా తయారు చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**




వరంగల్, అక్టోబర్ 25, మేజర్ న్యూస్ సూర్య: ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారంస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి 'ఏ' ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డిఓ సుమ, తహసిల్దార్ శ్రీకాంత్, ఎలక్షన్ డి టి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.




## డయల్ 100 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**గంజాయి విక్రయాలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలి**

**రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ అధికారిగా ఎస్ఐ స్థాయి అధికారి తప్పక విధులు నిర్వహించాలి**

**ప్రతి శుక్రవారం పోలీస్ స్టేషన్ లో శ్రమదానం చేయాలి**

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**




హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 25, మేజర్ న్యూస్: డయల్ 100 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులకు సూచించారు. శనివారం నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని కాకతీయ విశ్వవిద్యాలయ సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న కేసులను సమీక్ష జరిపడంతో పాటు పెండింగ్ కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల పై కఠినంగా వ్యవహరిస్తూనే వారి కదలికలు, స్థితి గతులపై నజర్ పెట్టాలని, గత కొద్ది కాలంగా రౌడీ షీటర్లు స్థానికంగా లేకుంటే, అతను ప్రస్తుతం నివాసం ఉంటున్న ప్రాంతానికి చెందిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చోరీలకు పాల్పడిన నిందితులతో పాటు, గంజాయి విక్రయాలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని తెలిపారు. సైబర్ నేరాల్లో కేవలం బాధితులు నష్టపోయిన సొమ్మును తిరిగి ఇప్పించడమే కాకుండా నిందితుడి ని పట్టుకొనేందుకు స్టేషన్ అధికారులు కృషి చేయాలని, పోక్సో కేసుకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలన్ని గడువు లోపు పూర్తి చేయాలని తెలిపారు. రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ అధికారిగా ఎస్. ఐ స్థాయి అధికారి తప్పక విధులు నిర్వర్తించాలని, ట్రాఫిక్ పోలీసుల తరహాలోనే స్టేషన్ అధికారులు తమ పరిధిలో పెండింగ్ లో వున్న ట్రాఫిక్ జరిమానాదారులకు ఫోన్ చేసి జరిమానా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చోరీ కేసుల్లో రికవరీ శాతాన్ని పెంచాలని, చోరీలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయడంతో పాటు నిందితులు దేశంలో ఎక్కడ ఉన్న అరెస్టు చేసేందుకు పోలీస్ అధికారులు ప్రణాళికను రూపోందించుకోవాలని పేర్కొన్నారు. కేసుల్లోని నిందితులను అరెస్టు చేయడంలో స్టేషన్ అధికారులు అలసత్వం వహించోద్దని, నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భాగస్వాయ్యంతో సిసి కెమెరాల ఏర్పాటుకై కృషి చేయడంతో సిసి కెమెరాల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా నిందితులకు ఖచ్చితంగా శిక్ష పడే రీతిలో పోలీస్ అధికారులు దర్యాప్తు చేపట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నేర చరిత్ర ఉన్న వ్యక్తుల ప్రస్తుత స్థితిగతులపై వివరాలు అందు బాటులో ఉండాలన్నారు. ట్రాఫిక్ ఎన్ఫోర్స్ కేసులను ట్రాఫిక్ పోలీసులతో పాటు, లా అండ్ ఆర్డర్ పోలీసులు నమోదు చేయాల్సి ఉంటుందని, పోలీస్ స్టేషన్లలో ఆహ్లాదకరమైన వాతవరణం కోసం మొక్కల పెంపకంతో పాటు స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఇందుకోసం ప్రతి శుక్రవారం పోలీస్ స్టేషన్ లో శ్రమదానం శ్రమదానం చేయాల్సి ఉంటుందని సిపి పోలీస్ అధికారులకు సూచించారు. సమావేశంలో ఈస్ట్ జోన్, వెస్ట్ జోన్ డిసిపి కు రాజమహేంద్ర నాయక్,డిసిపి అంకిత్కుమార్, వరంగల్ , జనగామ ఏఎస్పీ చేతన్నితిన్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్రావు, బాలస్వామి తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గోన్నారు.



# ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి

## చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, అక్టోబర్ 25, మేజర్ న్యూస్: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ ఏ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి ఏ జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి సి, క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఏ కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎ ఈ ఆర్ఆ ఓ ల ఆధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్లు, బి ఎల్ ఓ లు బి ఎల్ ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు.వీసీ లో అదనపు కలెక్టర్ బె న్హ లోమ్, ఆర్డీ వో లు, తహసీల్దార్ లు, కలెక్టరేట్ ఏవో తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతోస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా







# ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




భూపాలపల్లి ,సూర్య ప్రతినిధి అక్టోబర్ 25 మేజర్ న్యూస్: ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, అదనపు ఎన్నికల అధికారి లోకేష్ కుమార్ లు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియపై బూత్ స్థాయి అధికారుల చేస్తున్న ప్రక్రియను రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షణ చేస్తూ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ కేంద్రం స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటాతో పరిశీలన చేయాలని, ఈ రెండు జాబితాల్లో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి'ఏ' ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ప్రత్యేకంగా బూత్ స్థాయి అధికారులను కేటాయించి త్వరిత గతిన మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, రెవెన్యూ డివిజన్ అధికారి రవి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేయాలి

**కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**

**వాతావరణ పరిస్థితులపై రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి**

**సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో కలిసి ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25,మేజర్ న్యూస్ (సూర్య):ఖరీఫ్ 2025-26, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు, నిర్వహణకు సంబంధించి, రెవెన్యూ, పౌర సరఫరాలు, సహకార, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా, డిఆర్డీఏ, మెప్మా, గిరిజనశాఖ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ అన్నారు శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడుతూ గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ సిబ్బంది శిక్షణ తరగతులు రవాణా, గన్ని సంచులు, తార్పాలిన్లు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు, ప్రస్తుతం ప్రారంభమైన వరి కోతల వివరాలను తెలుసుకొని అందుకు అనుగుణంగా కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు, కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ మిషనరీస్ గన్ని సంచులు ప్రతి ఒక్కటి అందుబాటులో ఉంచుకొని రైతులకు ఇబ్బంది లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, నిర్లక్ష్యం వహించిన సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో ఐకెపి 59, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ,168, గిరిజన కార్పొరేషన్ 13, మెప్మా 2, మొత్తం కలిపి (242) ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్దనుండి ధాన్యమును సేకరించుటకు పక్కా ప్రణాళికతో, పౌరసరఫరాలు, సహకార, వ్యవసాయ, లీగల్ మెట్రోలజీ, మార్కెటింగ్, లీడ్ బ్యాంక్, రెవెన్యూ, పోలీస్, తదితర అన్ని విభాగాల సిబ్బందిని సమన్వయపరిచి ధాన్యం కొనుగోలను విజయవంతంగా నిర్వహించాలని, రైతుల సౌకర్యార్థం కలెక్టరేట్లో ధాన్యం కొనుగోలు పై ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, కేంద్రాల వద్ద రైతుల కోసం త్రాగునీరు, వైద్య క్యాంపులు, తదితర సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. రైస్ మిల్లర్లు, లారీ ఓనర్లు, హమాలీలు, ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహకులు సంబంధిత అన్ని విభాగాల సిబ్బందితో సమావేశం నిర్వహించాలని ఎలాంటి జాప్యం లేకుండా ఎవరి పనులు వారు చేసే విధంగా ఆదేశాలు జారీ



చేయాలని సూచించారు.స్థానిక తహసీల్దార్లు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసే ప్రదేశాలను పరిశీలించాలని సూచించారు.వాతావరణ వివరాలను సంబంధిత తాహసిల్దార్లు సిబ్బంది స్థానిక మండల స్థాయి గ్రామస్థాయి గ్రూపులలో వేసి రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు.పూర్తిస్థాయిలో ప్రభుత్వ సూచించిన ప్రకారం సన్న ధాన్యం దొడ్డు ధాన్యం కొనుగోళ్లకు వేరువేరుగా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, అన్ని మౌలిక వసతులు కల్పించాలని, అధికారులు ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, తొర్రూరు ఆర్డీవో గణేష్, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, అన్ని విభాగాల సంబంధిత సిబ్బంది అధికారులు, తాసిల్దారు లు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం సందర్భంగా కాళేశ్వరాలయానికి పోటెత్తిన భక్తులు



కాళేశ్వరం అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం లో  కార్తీక మాసం పురస్కరించుకొని అనుబంధ దేవాలయమైన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి , నవగ్రహాల వద్ద భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి కాలసర్ప, శని నివారణ పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి గర్భగుడిలో అభిషేక పూజలు నిర్వహించారు. మహిళలు శుభానందాదేవి ఆలయంలో కుంకుమార్చన పూజలు ఉసిరి చెట్టు కింద దీపాలు వెలిగించారు. దీంతో ఆలయ పరిసరాలు గోదావరి తీరంలో భక్తుల కోలాహలం నెలకొంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గోదావరి తీరం వద్ద వాహనాల పార్కింగ్ వల్ల భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్సై జి .తమాషా రెడ్డి పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు.

## ఎంపీఎల్ క్రికెట్ టోర్నీ కి టీ- షర్టులు స్పాన్సర్



మల్హార్, అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని వల్లెం కుంట లో మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్న మల్హార్ క్రికెట్ లీగ్ టోర్నీ లో ఆడుతున్న 11 టీం క్రీడాకారులకు శనివారం యువ జనతా ఫౌండేషన్ ప్రెసిడంట్, హై కోర్టు న్యాయవాది బుద్దార్థి నవీన్ టీ షరట్స్ స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం మెరుగు పరిచేందుకు, వ్యూహాత్మక ఆలోచనలు పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సింగనవేణి సంతోష్, నార రాజశేఖర్, నవీన్ సలాడీ క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీ నాగులమ్మ ఆలయంలో నాగుల చవితి శోభ

### పుట్టకు పాలు పోసి పూజలు చేసిన మహిళలు



మంగపేట, అక్టోబర్ 25, సూర్య (మేజర్ న్యూస్):మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ నాగులమ్మ ఆలయంలో శనివారం నాగులచవితి వేడుకలు ఘనంగా జరిగాయి. నాగుల చవితి పండగను పురస్కరించుకుని భక్తులు తెల్లవారుజామునుండే ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రాంగణం లో ఉన్న శ్రీ నాగులమ్మ పుట్టకు ,కంకనాగుల పుట్టకు ప్రత్యేక పూజలు చేసి పాలు,పండ్లు, గ్రుడ్లు, పిండి వంటల నైవేద్యంగా సమర్పించారు. అనంతరం గర్భగుడిలోని శ్రీ నాగులమ్మ అమ్మవారిని దర్శించుకొని మొక్కులు సమర్పించుకోగా, ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామీజీ తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఘనంగా నాగుల చవితి పూజలు

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 25 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంలోనాగుల చవితి సందర్భంగా శనివారం పుట్టలో పాలు పోసి ఘనంగా పూజలు నిర్వహించారు. వెంకటాపురం మండలం లోని అన్ని గ్రామాల్లోనాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివాలయం ప్రక్కన పాత సినిమా హాల్ పక్కన నాగులమ్మ పుట్టలో తదితర ప్రాంతాల్లోని పుట్టల దగ్గర భక్తులు, మహిళలు పూజలు చేశారు. సంప్రదాయం ప్రకారం చవితి ఉత్సవాలు చేసుకునేందుకు జనం ఆసక్తి కనబరిచారు. పుట్టకు పూజ చేసి పండుగ జరుపుకున్నారు. దీపావళినాడు కాల్చగా మిగిలిన టపాసుల్ని నాగుల చవితినాడు వెలిగించి పిల్లలు సంబరపడ్డారు.







## గౌడ సంఘం మండల అధ్యక్షుడిగా పాలకుర్తి రాజేష్ గౌడ్



గీసుగొండ అక్టోబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య)రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేష్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా రాజేష్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం గీసుగొండ మండల అధ్యక్షుడిగా నియమాక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన గౌడ సంఘం ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ప్రవీణ్ గౌడ్,రవికుమార్ గౌడ్, యాదగిరి గౌడ్,సత్యనారాయణ గౌడ్,రాజు గౌడ్,రామ్మో హన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,రాజు గౌడ్,కిషోర్ గౌడ్,శ్యామ్ సుందర్,రాహుల్ గౌడ్ లు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ జరగాలి

### ఇందుకు అన్ని పార్టీలు ఏకాభిప్రాయానికి రావాలి

### బీసీ జేఏసీ ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్



ములుగు క్రైమ్, అక్టోబర్ 25: (మేజర్ న్యూస్ సూర్య): జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లకు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరగాలని  బీసీ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ బందుకు ఇచ్చినట్లుగానే రాజ్యాంగ సవరణకు కూడా అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. రిజర్వేషన్ల సమస్యకు ప్రతిసారి వ్యతిరేక తీర్పులు వస్తున్నాయని, దీనికి రాజ్యాంగ బద్ధత కల్పించడమే శాశ్వత పరిష్కారమని అన్నారు. అదే విధంగా స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో మహారాష్ట్ర ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయని, కానీ ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదని అన్నారు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగిందని అన్నారు. ఇది మన రాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అన్నారు. రిజర్వేషన్ సాధనకై త్వరలోనే ములుగు జిల్లాలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు.

## కోతుల బెడద నుండి ప్రజలను పంట పొలాలను కాపాడాలి

### సిపిఎం మండల కార్యదర్శి దుగ్గి చిరంజీవి

తాడ్వాయి అక్టోబర్ 25మేజర్ న్యూస్ సూర్య : కోతుల బెడద నుండి ప్రజలను పంట పొలాలను రక్షించాలని సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి దుగ్గి చిరంజీవి అన్నారు. శనివారం తహసిల్దార్ కార్యాలయంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.ఈ  సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ప్రజలు అనేక ఇబ్బంది పడుతున్న ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు గ్రామపంచాయతీలు ఫారెస్ట్ అధికారులు ఎలాంటి చొరవ చూపడం లేదు ప్రజలు నిత్యవసర వస్తువులు కొనుక్కోవడానికి రోడ్డుకు ఎక్కితే రక్షణ లేకుండా పోయింది.రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులకు కోతుల వలన కాళ్లు,చేతులు విరిగి అంగవైకల్యానికి గురవుతున్నారు.రైతులు తమ పంట పొలాలలో వేసిన పంట కోతుల వలన తీవ్రంగా నష్టపోతున్నారు.ప్రతిరోజు గ్రామంలో ఏదో ఒక మూల కోతుల దాడులకు గురై గాయాల పాలవుతున్నారు.కోతుల బారి నుండి ప్రభుత్వం గ్రామపంచాయతీలు ఫారెస్ట్ అధికారులు రక్షణ కల్పించాలని కోతుల నివారణ కోసం ఇతర రాష్ట్రాల్లో ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చినట్లు మన



రాష్ట్రంలో కూడా ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలి ఆయన డిమాండ్ చేశారు.లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు దాసరి కృష్ణ,పుల్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి




## డ్రగ్స్ నియంత్రణలో యువత పాత్ర కీలకం

### జిల్లా అదనపు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ చంద్ర ప్రసన్న

వర్ధన్నపేట అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : సమాజంలో డ్రగ్స్ నిర్మూనలలో యువత కీలకమని, యువత మత్తు పదర్థాలకు దూరంగా ఉండాలని జిల్లా అదనపు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ చంద్ర ప్రసన్న సూచించారు. శనివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అదనపు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ చంద్ర ప్రసన్న హాజరై మా ట్లాడుతూ కొందరు డ్రగ్స్ బారినపడి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల నడవడికను, ప్రవర్తనను గమనిస్తు ఉండాలని సూచిం చారు. గంజాయి, హెరాయిన్, నార్కోటిక్స్, తదితరాల వల్ల కలిగే నష్టాలపై యువతను చైతన్యవంతం చేయాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం సమాజంలో అతిపేద్ద సమస్యగా మారిందని, ముఖ్యంగా యువత వాటి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చెడు స్నేహాల వలన మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకోవడంతో కుటుంబం మొత్తం బాధపడాల్సి వస్తుం దన్నారు. మాదక ద్రవ్యాల అమ్మకాలు, వినియోగం వంటివి గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.

**నాగుల పంచమి వేడుకల్లో...**

నాగుల పంచమి పర్వదినాన్ని వర్ధన్నపేట పట్టణంలోని బాలఅంజనేయస్వామి దేవాలయంలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మం లో ఎస్సు సాయిబాబు, కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సూజత, అధ్యాపకులు రాజేం ద్రప్రసాద్, శోభరాణి, స్వరూప, సమీనా, రాజ్కుమార్, సంధ్యారాణి, సత్యానా రాయణ, హిందుజా, అడ్వకేట్ బి.విక్రమ్, విద్యార్థులు, పాల్గొన్నారు.




## గుప్తనిధుల ముఠా అరెస్ట్



భీమదేవరపల్లి, అక్టోబర్ 25(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో గుప్త నిధుల కోసం అక్రమ తవ్వకాలు చేస్తున్న ఏడుగురు వ్యక్తులను శనివారం పోలీసులు పట్టుకు న్నారు. టాస్క్ ఫోర్స్, ముల్కనూర్ పోలీసుల సంయుక్త దాడిలో ఈ ముఠా బట్టబయలైంది. టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ వివరాల మేరకు ఈ ముఠా ప్రాచీన నిధులు ఉన్నాయనే నమ్మకంతో రాత్రివేళల్లో తవ్వకాలు చేపట్టినట్లు విచారణలో తెలిసిందన్నారు. నిందితుల వద్ద నుంచి రూ.3 లక్షల విలువైన మెటల్ డిటెక్టర్, క్రెటా కారు, ఒక ట్యాబ్, 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఒక నిందితుడు పరారీలో ఉన్నాడని, అతని కోసం పోలీసులు గాలింపు కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ తవ్వకాల వెనుక మరికొందరు వ్యక్తులు ఉన్నారో.. లేదో అనేది కూడా పరిశీలనలో ఉందన్నారు. అధికారుల సమాచారం ప్రకారం, ప్రాచీన వస్తువులు, గుప్త నిధుల కోసం ఇలాంటి అక్రమ తవ్వకాలు కొన్ని ప్రాంతాల్లో పెరుగుతున్నాయని తెలిపారు. ఇందులో ముల్కనూర్ ఎస్ఐ రాజు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ

రాయపర్తి అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి వరి ధాన్యాన్ని సీసీఐ ద్వారా పత్తిని అమ్ముకొని మద్దతు ధర పొందాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని కూనమల్ల అనురాధ తెలిపారు శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో మండలంలోని హార్వెస్టర్ల యజమానులు డ్రైవర్లు రైతులు ఐకెపి మహిళా సంఘాల తో కొనుగోలు కేంద్రాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు రైతులు పాటించవలసిన నియమ నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని అనురాధ మాట్లాడుతూ వరి కోతల సమయంలో హార్వెస్టర్ ఆర్ పి ఎం స్పీడ్ 18- 20 పెట్టాలని సూచించారు,బ్లోయర్ ఆన్ లో ఉండాలి, పూర్తిగా పక్వానికి వచ్చినతరువాతనే వరి కోతలు కోయాలని తెలిపారు వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం కావడం తో అందరు ఐకెపి సెంటర్ ఇంచార్జ్ లు సీరియల్ ప్రకారం రైతుల వివరాలు రిజిస్టర్ లో నమోదు చెయ్యాలని తేమ శాతాన్ని రోజు చెక్ చెయ్యాలని, ప్యాడి క్లీనర్ లో తప్పనిసరిగా క్లీన్ చేసి ప్రభుత్వ నిబంధనల ప్రక్కరం కొనుగోలు చెయ్యాలని సూచనలు చెయ్యడం జరిగియింది అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కేంద్ర ప్రభుత్వము వారు, ఈ వానాకాలం పండించిన పత్తిని కనీస మద్దతు ధరకు అమ్ముకొనుటకు కొత్త నిబంధనను ప్రవేశ పెట్టడం జరిగిందని కపాస్ - కిసాన్ అనే యాప్ లో, ప్రభుత్వానికి పత్తి అమ్ముకొనుటకు, మార్కెట్ కు వెళ్లే, మూడు రోజుల ముందుగా విధిగా స్లాట్ బుక్ చేసుకోవాలన్నారుదీని కొరకు రైతు సోదరులు పాటించవలసిన కొన్ని ముఖ్యమైన నియమ నిబంధనల సూచించారు ఈ సంవత్సరం, 8% తేమ ఉన్నటువంటి పత్తికి కేంద్రప్రభుత్వం నిర్ధారించిన కనీస మద్దతు ధర 8,110 రూపాయలుగా అందిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ వాన కాలం 2025లో పండిన పత్తి పంటను .. కనీస మద్దతు ధరకు, ప్రభుత్వానికి అమ్ముకొనుట నమోదైనటువంటి, పత్తి పంట వివరాల రైతుల జాబితా, సెల్ ఫోన్ నెంబర్లతో సహా, మీ యొక్క గ్రామపంచాయతీ నోటీస్ బోర్డులో వ్యవసాయ శాఖ సిబ్బంది, అతికించడం జరుగుతుంది. అన్నారు అట్టి జాబితాలో, ఉన్నటువంటి సెల్ ఫోన్ నెంబర్, ప్రస్తుతం కూడా పనిచేయుచున్నట్లయితే ఒకవేళ అట్టి సెల్ ఫోన్ నెంబర్ ప్రస్తుతం పని చేయకపోతే, మీ గ్రామాలలోని ఏఈఓ వద్ద,ఆ రైతు, తన యొక్క ప్రస్తుతం పనిచేయుచున్న సెల్ ఫోన్ నెంబర్ను , ఖచ్చితంగా కపాస్ - కిసాన్ యాప్ లో మార్చుకోవాలన్నారు. రైతులు ఏరిన పత్తిని,బాగా ఎండబెట్టుకొని తేమ శాతం ఖచ్చితంగా 8% నుండి 12% ఉండే విధంగా చూసుకుని, చెత్తాచెదారం లేకుండా ఉండే విధంగా చూసుకోవాలన్నారు అలాగే ఎట్టి పరిస్థితుల్లోను యూరియా డిఎపి ఇతర ఎరువుల యొక్క లేదా ఇతర ప్లాస్టిక్ సంచులలో ఎట్టి పరిస్థితుల్లోనూ పత్తిని మార్కెట్ కి తీసుకపోరాదని. పత్తిని లూజుగా మాత్రమే వాహనాలలో తీసుకెళ్లాలని . లేనిచో, తప్పనిసరి పరిస్థితిలో, పాత చీరలలో గాని నూలుతో తయారుచేసిన దుప్పట్లలో గాని కట్టి తీసుకొని వెళ్లాలని తెలిపారు రైతులు వరి పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని ఆమె కోరారు ఈ కార్యక్రమం మండల అధికారులు తాసిల్దార్ శ్రీనివాస్ గారు , ఎంపీడీవో కిషన్ గారు , మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రంగారు ,రాయిపర్తి సొసైటీ చైర్మన్ కుందూరు రాంచంద్ర రెడ్డి గారు, ఏపీఎం రవీందర్ ఏఈఓ మనస్విని రైతులు తదితరులు పాలుగొన్నారు





# ఎస్.ఐ.ఆర్. జాబితా పకడ్బందిగా తయారు చేయాలి



### భూభారతి దరఖాస్తులను

## త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వర్ధన్నపేట, అక్టోబర్ 25, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ప్రతి ష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటనే అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శనివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద డిఆర్ ఓ విజ యలక్ష్మి తో కలిసి వర్ధన్నపేట తహసిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు మండలంలోని తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు , ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి,ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా, లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైన ట్లయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసి సకాలంలో సర్టిఫికెట్లు ప్రజలకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో తహశీల్దార్ విజయ్ సాగర్, నాయబ్ తహసీల్దార్ వినయెందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### డిసెంబర్ 22 నుండి హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ ఉత్సవాలు

#### ఆజ్మీర ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు హాజ్ సయ్యద్ మహతాబ్ నియాజీ



హనుమకొండ , అక్టోబర్ 25, మేజర్ న్యూస్ సూర్య, అజ్మీర్ లో డిసెంబర్ 22 నుండి డి సెం బర్ 30 వరకు హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ 814 ఉత్స వాలు నిర్వహిస్తున్నట్లు ఆజ్మీర ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు హాజ్ సయ్యద్ మహతాబ్ నియాజీ తెలిపారు. రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్ జిల్లా కేంద్ర మైన అజ్మీర్ హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ దర్గా ఉందని తెలిపారు. దర్గాను దర్శించుకో వడానికి దేశ నలుమూలల నుంచే కాక పొరుగు దేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్ ల నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తా రన్నారు. నమ్మకం గల వివిధ మతాల భక్తులు కూడా తమ పిల్లల కు ఉద్యోగాలు రావడం లేదని , పెళ్లిళ్లు జరగడం లేదని దర్గాను దర్శించుకుంటారని తెలిపారు. ముస్లిం నెల వంక కనబడిని డిసెం బర్ 22 నుండి డిసెంబర్ 30 వరకు ఉర్సు ఉత్సవాలు జరుగుతా యని పేర్కొన్నారు. భక్తులందరికి భోజనం వసతి కల్పిస్తామని ఆయన తెలిపారు.

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 25 (మేజర్ న్యూస్ సూర్య): ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్.తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే






ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి ఏ, ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి,డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సలీం, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

హనుమకొండ సూర్యప్రతినిధి, అక్టోబర్ 25, మేజర్ న్యూస్: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతోస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ ఏ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని







కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి ఏ జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి సి, క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఏ కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎ ఈ ఆర్ఓ ల ఆధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్లు, బి ఎల్ ఓ లు బి ఎల్ ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మొదట కేటగిరి ఏ ఓటరు జాబితాను కన్ఫామ్ చేస్తామని తర్వాత కేటగిరి సి, డి లను కేటగిరి మ్యాపింగ్ శనివారం కల్లా పూర్తి చేస్తామని, రాష్ట్ర ఎన్నికల అధికారి సూచనలు పాటిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమకొండ, పరకాల రాథోడ్ రమేష్, డాక్టర్ కే నారాయణ సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వానరాల సమస్యకు పరిష్కారం చూపండి



## సిపిఎం ఆధ్వర్యంలో తాసిల్దార్ వినతి పత్రం

గోవిందరావుపేట, అక్టోబర్ 25 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలో ప్రధాన సమస్యగా ఉన్న కోతల సమస్యను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం తాసిల్దార్ వినతిపత్రం అందజేశారు. శనివారం కోతల సమస్యను పరిష్కరించాలని ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేశారు. గోవిందరావుపేట మండలంలో కోతుల సమస్య నుండి ప్రజలను కాపాడాలని, పంట పొలాలను రక్షించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గొంది రాజేష్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కోతుల సమస్య ద్వారా ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, కర్రలేకుండా మనిషి తోడు లేకుండా, ఇంటి నుండి బయటకు వచ్చే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కోతుల నుండి ప్రజలకు ప్రాణభయం ఉందని ఇప్పటికే గ్రామంలో దాదాపు 1000 మందికి పైగా కోతులు కరవడం జరిగిందని వీరికి ఆరోగ్య ఖర్చులు చాలా అవుతున్నాయని కొంత మంది వృద్ధులు కోతుల బారినపడి చనిపోవడం జరిగిందని ప్రభుత్వం దీనిని చిన్న సమస్యగా కాకుండా ప్రజలకు ఉన్నటువంటి సామాజిక సమస్యగా చూస్తూ దీనిపై ఒక చట్టం తీసుకువచ్చి కోతుల నిర్మూలన చేయాలని అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని ఇది రాష్ట్రవ్యాప్త సమస్య అని ఎమ్మెల్యేలు మంత్రులను మన గ్రామాలకు వచ్చినప్పుడు కోతుల సమస్యపై నిలదీయాలని వీటి సమస్యపై కృషి చేయాలని ప్రతి గ్రామం నుంచి వినతి పత్రాలు అందజేయాలని పిలుపునివ్వడం జరిగింది.

ప్రజలు పార్టీలకతీతంగా ఉద్యమంలో పాల్గొనాలని భవిష్యత్తులో చలో కలెక్టరేట్ ఉద్యమం చేపడుతామని ఆ పోరాటంలో ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల తాసిల్దారు కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొదిల్లా చిట్టిబాబు, ఎర్రదనమ్మ, గుండు రామస్వామి బుర్ర శ్రీనివాస్, కాప కోటేశ్వరరావు, గుండు లెనిన్, నిమ్మల బిక్షం, వెంకటేశ్వరరావు, శీను, శ్రీరామోజు సువర్ణ, అచ్చమ్మ, మంచాల కవిత, కడారి నాగరాజు, అంబాల మురళి, కొట్టే కృష్ణారావు, తదితర ప్రజలు పాల్గొనడం జరిగింది.

## అనసూర్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 25,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి లో నూక అనసూర్య అనారోగ్య కారణాలతో మృతి చెందారు.ఈ సందర్భంగా శనివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆమె పార్థివా దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మృతురాలి కుమారుడు శివునిపల్లి కి చెందిన మాధురి ఫెర్టిలైజర్స్ దుకాణం యజమాని నూక రమేష్ ను పరామర్శించారు. అదేవిధంగా మృతురాలి కుమార్తెలు ,అల్లుళ్లు పద్మప్రభాకర్,రేవతితెల్లాకుల రామకృష్ణ,మనుమలు శ్రావణ్, సందీప్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంగ్రెస్ నాయకుడు జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడుతెల్లాకుల రామకృష్ణ ఆధ్వర్యంలో మృతురాలి రెండు నేత్రాలను హైద్రాబాద్ లోని ఎల్.వి ప్రసాద్ ఐఇన్స్టిట్యూట్ కు దానం చేసినందుకు గాను బాధిత కుటుంబ సభ్యుల సేవతత్పరతను ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, నాయకులు బూర్ల శంకర్,పోశాల కృష్ణ,ఇనుగాల రాజిరెడ్డి, గట్టు రమేష్, రాజేష్ నాయక్,గాదెపాక సుధాకర్ బాబు,నీరటి ప్రభాకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో 25 మద్యం షాపులకు 726 దరఖాస్తులు

### మల్లంపల్లి షాపుకు అత్యధికంగా 77 దరఖాస్తులు

### దరఖాస్తుల ద్వారా ఫీజు రూపంలో 21.78 కోట్ల ఆదాయం

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 25 (మేజర్ న్యూస్) : జిల్లాలోని ములుగు ఏటూరునాగారం ఎక్సైజ్ స్టేషన్లో పరిధిలో గల 25 ఏ4 మద్యం దుకాణాలకు రెండు సంవత్సరాలకు 726 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి 21 కోట్ల 75 లక్షల రూపాయల ఆదాయం లభించింది. వివరాల్లోకి వెళితే 2025 – 27 సంవత్సరాలకు ములుగు జిల్లాలోని ములుగు, ఏటూరు నాగారం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఏ4 మద్యం షాపుల దరఖాస్తు ప్రక్రియ తేదీ 23ముగిసింది. ములుగు జిల్లాలోని మొత్తం 25 మద్యం షాపులకు గాను 726 దరఖాస్తులు రావడం జరిగింది. దరఖాస్తు ఫీజు రూపంలో 21 కోట్ల 78 లక్షల రూపాయల ఆదాయం ఆర్జించడం జరిగింది. ములుగు జిల్లాలో అత్యధికంగా మల్లంపల్లి మద్యం షాపుకు (77) దరఖాస్తులు రావడం జరిగింది. ఈనెల 27న మద్యం షాపుల కేటాయింపుకు సంబంధించిన లాటరీ ప్రక్రియను భూపాల్ పల్లి పట్టణంలోని మంజూరు నగర్ లోని ఇల్లెందు క్లబ్ హౌస్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ రాహుల్ శర్మ సమక్షంలో ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లాలోని మద్యం షాపులకు దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులు, ఆథరైజ్డ్ రెప్రెసెంటేటివ్ ఈనెల 27న సోమవారం ఉదయం 9 గంటలకల్లా ఇల్లందు క్లబ్ హౌస్ ఫంక్షన్ హాల్ నందు వారికి కేటాయించిన సీట్లలో హాజరు కావాల్సిందిగా ఈ సందర్భంగా కోరారు. దరఖాస్తుదారులు లేదా ఆర్థరైజ్డ్ రెప్రెసెంటేటివ్ ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి వారు దరఖాస్తు చేసిన సమయంలో వారికి ఇచ్చినటువంటి రిసిప్ట్ తో పాటు ఎంట్రీపాస్ ఒరిజినల్ ను తీసుకొని హాజరు కావాల్సి ఉంటుందని భూపాలపల్లి జయశంకర్ జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సూచించారు.



## క్రీడాకారులకు భోజన సదుపాయాలు కల్పించిన పేగళ్లపాటి




గీసుగొండ అక్టోబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య)కర్ణాటకలో జరుగుచున్న 31వ దక్షిణ భారత జాతీయస్థాయి సీనియర్ ఖో ఖో తెలంగాణ పురుషుల,మహిళల క్రీడాకారులకు ట్రైన్ లో బ్రేక్ ఫాస్ట్ ,లంచ్ ,డిన్నర్ అప్ అండ్ డౌన్ కి భోజన వసతి కోసం సామాజిక సేవకులు,గీసుగొండ శ్రీమంతుడు పెగళ్లపాటి లక్ష్మీనారాయణ రూ.20వేలు నిర్వాహకులకు అందచేశారు.ఈ సందర్భంగా బ్రేక్ ఫాస్ట్,లంచ్,డిన్నర్ ఏర్పాటు చేసిన లక్ష్మీనారాయణ దంపతులకు తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ సెక్రటరీ నాతి కృష్ణమూర్తి,వరంగల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట శ్యామ్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

### జూబ్లీహిల్స్ లో బిసిఅభ్యర్థి నవీన్ యాదవ్ ను

## అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్



తాడ్వాయి అక్టోబర్ 25మేజర్ న్యూస్ సూర్య : జూబ్లీహిల్స్ ఎమ్మె ల్యే అభ్యర్థిగా నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవా లని ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళిత బహుజనులు మైనార్టీలు నాయకత్వం పెరగాలంటే జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు అన్ని అగ్రకులాలకు సీటు ఇచ్చారు.ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే బిసి అభ్యర్థి నవీన్ యాదవ్ కు సీటు కేటాయించడం సంతోషం వ్యక్తం చేస్తున్నాను రాష్ట్రం లో బిసి లకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామి ఇచ్చిన ఏకైక పార్టీ కాంగ్రెస్ బిసి అభ్యర్థికి సీటు కేటాయించిన పార్టీ కాంగ్రెస్ అని బిసి సంఘాలు గర్వం చెప్పుకుంటున్నాయి. బిసి అభ్యర్థి నవీన్ యాదవ్ కుల సంఘాలు, బిసి సంఘాలు గెలిపించుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రం లో 85 % కలిగిన దళిత బహుజన వర్గాలు నిజాయితీ గా తమ సత్తా చాటాలని కుల సంఘాల నాయకులుగా పేరుచెప్పుకునే ప్రతి ఒక్కరు తమ నైతిక విలువలను బిసి అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతో కాపాడు కోవాలని సూచించారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

తాడ్వాయి అక్టోబర్ 25మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ములుగు జిల్లా కేంద్రానికి చెందిన స్రవంతి హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో గైనకాలజిస్ట్, పీడియాట్రిషన్,జనరల్ సర్జన్,జనరల్ ఫిజీషియన్ సంబంధించిన డాక్టర్లు వైద్య పరీక్షలు చేయనున్నారు.దీని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్రవంతి హాస్పిటల్ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.



## వాహనాలు తనిఖీ చేసిన కొయ్యూరు పోలీసులు

మల్హార్, అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య :మండలంలోని కొయ్యూరులో శనివారం కొయ్యూరు ఎస్ఐ 2 రాజన్ కుమార్ ఆధ్వర్యంలో మంథిని – కాటారం ప్రదాన రహదారి పై పోలీసులు విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. పలు అనుమానిత వాహనాలను నిలిపి క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనదారుల లైసెన్సులను ఇతరత్రా ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపితే సీజ్ చేస్తామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని సూచించారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుల్స్ మోసిన్, మాచర్ల మధుకర్, టీజీ ఎస్పీ స్టాఫ్, మోత్కూరి భూపాల్, త్రివాసు, శివ పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి పూజా కార్యక్రమాలు



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్25,మేజర్ న్యూస్(సూర్య): నాగుల చవితి సంధర్భంగా శనివారం ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మర్రి చెట్టు శివాలయంలో పూజరులు రామలింగయ్య శర్మ, ప్రవీణ్ శర్మ, శ్రీనివాస్ శర్మల వేద మంత్రాలనడుమ భక్తులు పుట్టలో పాలు పోసి నాగేంద్రుడికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులుకొలిపాక సతీష్,శరత్ కుమార్,భార్గవి ,వేణు, మౌనిక,రాజేష్, అమూల్య,దేవకి,సురేష్,మధుతదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి మారుపేరు ఎమ్మెల్యే కడియం శ్రీహరి



### 15 ఏళ్ల నిరీక్షణ ఎమ్మెల్యే కృషితో సాకరమైంది చిల్పూర్ గుట్ట చైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు

స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్), అక్టోబర్25,మేజర్ న్యూస్ (సూర్య):అభివృద్ధికి మారుపేరు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావుఅన్నారు.చిల్పూర్ మండలానికి ఆర్అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ,బిటి ట్రైబల్ రోడ్లు మంజూరు చేసిన సందర్భంగా పొట్లపల్లి శ్రీధరరావు ఆధ్వర్యంలో వారి నివాసంలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య చిత్రపటానికి పాలాభిషేకం,పూలాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూచిల్పూర్ మండల రహదారులకు మహర్దశ పట్టనుందని అన్నిగ్రామాల్లో రోడ్ల రూపురేఖలు మారనున్నాయని అన్నారు. 17.60 కోట్లతో పల్లగుట్ట క్రాస్ నుంచి మల్లన్న గండి వరకు పల్లగుట్ట,కృష్ణాజి గూడెం,ఫతేపూర్, గార్లగడ్డ తండ గ్రామాల మీదిగా డబుల్ రోడ్డు నిర్మాణానికి మార్గం సుగమమైందన్నారు. అలాగే లింగంపల్లి నుంచి అబ్దుల్ నాగరం వరకు 2.5 కోట్లు,గోవర్ధనగిరి నుంచి చిల్పూర్ వరకు14.52 కోట్లుమంజూరు.చిన్న పెండ్యాల నుండి తరిగొప్పుల వరకు 46.03 కోట్లురాజవరం నుండి కిమా తండ వరకు 104.34 కోట్లు,ట్రైబల్ బిటి రోడ్స్వాచ్య తండా 37.38 కోట్లుఫకీర్ తాండ 37.32 కోట్లు,ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ 110 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగాఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కడియంపై అదేవిధంగా నియోజకవర్గంపై అభిమానంతో అభివృద్ధికి అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్నారని ఈ క్రెడిట్ అంతా ఎమ్మెల్యేకు దక్కుతుందన్నారు.కావున నియోజకవర్గ ప్రజలు సీఎంకు ఎమ్మెల్యేకు రుణపడి ఉన్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను



భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగాసీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంత్రులకు పొట్లపల్లి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేను కోరిన నందుకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కోరిన గుట్ట చైర్మెన్ శ్రీధరరావుకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్,పీఏ సీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు,డైరెక్టర్ ఉమ్లానాయక్, మాజీ సర్పంచ్ రూప్లనాయక్, మాజీ ఎంపీటీసీ ఎన్నకూస కుమార్,మాజీ జడ్పిటిసి భూక్య స్వామి నాయక్,చిల్పూర్ గుట్ట డైరెక్టర్ వేముల వెంకటేశ్వర్లు,సుధాకర్, జిల్లా నాయకులు మల్లారెడ్డి, బొమ్మిశెట్టి బాలరాజు, సురేష్ కుమార్, సంజీవ,మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేన్ మొక్కలను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

### క్షేత్ర పర్యటనలో కేన్ రక్షిత ప్రాంతాన్ని సందర్శించి, అధ్యయనం చేసిన వాగ్దేవి విద్యార్థులు

వెంకటాపూర్, రామప్ప అక్టోబర్ 25 (మేజర్ న్యూస్ సూర్య): అత్యంత అరుదైన కేన్ జాతిని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కెన్ మ్యాన్ ఆఫ్ తెలంగాణ డాక్టర్ సుతారి సతీష్ విద్యార్థులకు సూచించారు. శనివారం హనుమకొండ వాగ్దేవి డిగ్రీ అండ్ పిజి కళాశాల వృక్షశాస్త్ర విభాగ విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా పాలంపేట గ్రామ శివారులోని కేన్ రక్షిత ప్రాంతాన్ని సందర్శించి, సమగ్ర అధ్యయనం చేశారు. ఈ సందర్బంగా కేన్ మాన్ అఫ్ తెలంగాణ డా. సుతారి సతీష్ విద్యార్థులకు కేన్ మొక్కల ప్రాముఖ్యత, కేన్ ప్రాంతం ఏ రకంగా జీవవైవిధ్యం తో కూడి వున్నది, తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని ఈ మొక్కల ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు రామప్ప ఆలయం, సరస్సులను సందర్శించారు. ఆలయ గైడ్ విజయ్ రామప్ప ఆలయ విశిష్టత, కాకతీయుల శిల్ప కళా నైపుణ్యం, గొలుసు కట్టు చెరువుల గూర్చి విద్యార్థులకు వివరించారు. అనంతరం, ఏటూరునాగారం అభయారణ్యం, బ్లాక్బెర్రీ ఐలాండ్ లను సందర్శించి, దేశీయ మొక్కలు, జీవావరణంలో అడవుల పాత్ర, జీవవైవిధ్యత, ఔషధ మొక్కలు, గిరిజన





జాతులు స్థానిక మొక్కలను వివిధ రోగాలను నయం చేయడానికి వాడే విధానం, వంటి విషయాలపై అవగాహన విద్యార్థులకు డా. సతీష్ అవగాహన కల్పించారు. ఈ క్షేత్ర పర్యటనలో అధ్యాపకులు డా. హరేంధేర్ రెడ్డి, కవిత, రమేష్, యాకూబ్ పాషా, మోహన కృష్ణ, సురేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.


# ఫేషియల్ రికగ్నిషన్ లో ఉత్తముడు కృష్ణమూర్తి

## సన్మానించిన రాష్ట్ర విద్యాశాఖ




ములుగు టౌన్, అక్టోబర్25, మేజర్ న్యూస్ సూర్య : ప్రభుత్వ విద్యాసంస్థల్లో పారదర్శకంగా బోధన కోసం ప్రభుత్వం తీసుకువచ్చని ఫేషియల్ రికగ్నిషన్ సిస్టంలో ములుగు జిల్లాలోని ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉత్తమంగా వ్యవహరించారు. రాష్ట్రస్థాయిలో ముగ్గురు ఉపాధ్యాయులను గుర్తించగా అందులో ములుగు మండలం జంగాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ రాసమల్ల కృష్ణమూర్తి కూడా ఉన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల హాజరును సాంకేతికంగా పర్యవేక్షించేందుకు ప్రవేశపెట్టిన ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారా హాజరు శాతాన్ని నమోదు చేశారు. ఆగస్టు నుంచి ప్రారంభమైన ఈ సిస్టంలో 38పనిదినాలకు గాను కృష్ణమూర్తి 36రోజులు పాఠశాలకు హాజరై ఎఫ్ఆర్ఎస్ లో హాజరు నమోదు చేశారు. హైదరాబాద్ లోని డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇనిస్టిట్యూట్లో డీఈవోల సమక్షంలో ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఏఎస్పీడీ రాధారెడ్డి, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్, మోడల్ స్కూల్స్ డైరెక్టర్ శ్రీనివా సాచారి, వరంగల్ ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి తదితరులు శనివారం రాస మల్ల కృష్ణమూర్తిని శాలువాతో సన్మానించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ములుగు జిల్లా విద్యాధికారి ఎ.సిద్ధార్థ రెడ్డి హాజరై ఎఫ్ఆర్ఎస్ ద్వారా పార దర్శక బోధనకు అవకాశం ఉంటుందన్నారు. ఉద్యోగులు అందరూ తప్పక పాటించాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన, నిబద్ధత, సాంకేతికత పట్ల అవగాహన పెంపొందించడంలో ఈ వ్యవస్థ కీలకంగా మారుతుందన్నారు.రాష్ట్రస్థాయిలో ములుగు జిల్లాకు గుర్తింపు లభించడం హర్షణీయమన్నారు.

# మైలారం భక్తాంజనేయ స్వామికి మకర తోరణం బహూకరణ



గణపురం రూరల్, అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మైలారం గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి శనివారం మకర తోరణం బహూకరించారు. మైలారం గ్రామానికి చెందిన పద్మనాభస్వామి కుమార్తె దివ్య స్వామివారికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీవెంకటరమణాచార్యులు నారాయణపూర్ ఆధ్వర్యంలో లలిత పద్మనాభస్వామి చేతుల మీదుగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయా



నికి మకర తోరణాన్ని అంద జేసిన దివ్యకు గ్రామస్థులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## వరంగల్ జిల్లా ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ చంద్ర ప్రసన్న

వర్ధన్నపేట అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: గ్రామీణ ప్రాంతాలలో రైతులు న్యాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వరంగల్ జిల్లా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ చంద్ర ప్రసన్న అన్నారు. శనివారం వర్ధన్నపేట మండలంలోని కట్రీయాల గ్రామములోనీ రైతు వేదికలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ చంద్ర ప్రసన్న హాజరై మాట్లాడుతూ రైతులకు పంట నష్టం, భూమి పట్టాదారు, ఇనామ్ భూములు, కౌలు రైతు చట్టాల పై రైతులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. రైతులకు ఎలాంటి న్యాయపరమైన సలహాలు సూచనలు అవసరమైన సమయంలో జిల్లా కోర్టు సముదాయంలోని న్యాయ సలహా కేంద్రాన్ని ఆశ్రయించినట్లయితే రైతులకు కావలసిన న్యాయ సలహాలు సూచనలు ఉచితంగా అందించబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమములో డిపెన్స్ కౌన్సిల్ మెంబర్ సురేష్, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ శృతి, వర్ధన్నపేట తహిసిల్దర్ విజయ సాగర్, ఎ.ఓ విజయ్ కుమార్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,ఎస్ట్ర సాయిబాబు,రైతులు పాల్గొనడం జరిగింది.




# పిల్లలు క్రమశిక్షణతో విద్యను నేర్చుకుంటారు



చిట్యాల, అక్టోబర్ 25 మేజర్ న్యూస్: అంగన్ వాడి కేంద్రాలలో క్రమ శిక్షణతో కూడిన విద్యను నేర్చుకుంటారని ఎంపీడీవో జయశ్రీ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంగన్ వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య ఈసీసీ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయ శ్రీ మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరినీ ప్రైవేటు స్కూల్ కు పంపకుండా అంగన్ వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. పిల్లలకి అంగన్ వాడి కేంద్రాలలో ప్రభుత్వం అందించే పౌష్టికాహారం, పోషకాహారాలు ద్వారా పిల్లలలో ఎదుగుదల ఉంటుందన్నారు. ఆట, పాట, కథల ద్వారా క్రమ శిక్షణతో కూడిన విద్యను, మంచి అలవాట్లను అంగన్ వాడీ కేంద్రాలలో నేర్చుకుంటారని ఆమె అన్నారు. పౌరులుగా ఎదగటానికి పునాది లాంటి అంగన్ వాడి కేంద్రాలకు పంపించాలని సూచించారు. అంగన్ వాడీ కేంద్రాలలో కాన్వెంట్ స్కూల్ లో లేని పరికరాలను ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. పిల్లలు తొందరగా ఆట వస్తువులను చూస్తూ తెలుగు ఇంగ్లీష్ ఎల్కేజీ, యూకేజీ, నర్సరీ, బోధనకి అలవాటు పడతారని ఆమె అన్నారు. మూడు సంవత్సరాల లోపు పిల్లలకు కోడిగుడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయప్రద, అంగన్ వాడి టీచర్లు భాగ్యమ్మ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శిగా రామ్మూర్తి, భూమిరెడ్డి

ములుగు క్రైమ్ అక్టోబర్ 25: (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కేంద్రంలోని స్టేట్ టీచర్స్ యూనియన్ భవనంలో సీనియర్ సిటిజన్ ఫోరం ఎన్నికలు నిర్వహించడమైనది అధ్యక్షులుగా బాసాని రామ్మూర్తి, కార్యదర్శిగా కొమురవెల్లి భూమిరెడ్డి,అసోసియేట్ అధ్యక్షునిగా చాగర్ల ఐలయ్య, కోశాధికా రిగా మాడిశెట్టి దేవేందర్ ప్రచార కార్యదర్శిగా నామాల చంద్రమౌళి ఏకగ్రీవం గా ఎన్నికైనారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ 60 సంవత్సరాల పైబడిన వారందరూ సీనియర్ సిటిజన్ ఫోరంలో సభ్యత్వం తీసుకోవాలని అన్నారు జిల్లాలోని వయోవృద్ధుల సమస్యల ఏమైనా ఉంటే ఈ ఫోరం దృష్టికి తీసుకువచ్చినట్లయితే



ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యల పరిష్కా రానికి కృషి చేయగలమని అన్నారు. జిల్లాలోని వృద్ధుల సమస్యల పరిష్కా రానికి తమ వంతు సహాయ సహకారాలు అందించగలమని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పోరిక శ్యామల నాయక్, గండ్రకోట అయిమల్లు, కందకట్ల సారయ్య, కోండి సదానందం, ఇంజపూరి నరసింహ రాములు మున్న, రాజ కొమురయ్య, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

# విద్య, జీవన నైపుణ్యాలే జీవితానికి పునాది





## మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్

వర్ధన్నపేట అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు తమ ఉన్నతమైన భవిష్యత్తుకోసం విద్యతోపాటు జీవన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్ అన్నారు. శనివారం వర్ధన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ వారు ఏర్పాటు చేసిన 'సామజిక సంస్కార విద్యావికాస ప్రేరణ' కార్యక్రమంలో వారు విద్యార్థులనుద్దేశంచి మాట్లాడారు. విద్యార్థులు తమ ఉన్నతమైన భవిష్యత్తుకోసం నిరంతరం విద్యలో తమనుతాము మెరుగురచుకోవాలని, జీవన నైపుణ్యాలను అలవరచుకోవాలని అన్నారు. ఈరోజు వర్ధన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దామోదర్ మాట్లాడుతూ.. ఇంటర్ మీడియేట్ స్థాయి ఒక ఎమోషనల్ ఏజ్ (ఉద్వేగాల వయస్సు) అని, తమకు గల అవేశాలను, శక్తియుక్తులను తమ నియంత్రణలో పెట్టుకుంటూ వాటిని సరైన దారికి మల్లించుకుంటే అద్భుతాలు సాధించవచ్చని అన్నారు. కాని కొంత మంది విద్యార్థులు తమ చురుకుదనాన్ని అసాంఘిక కార్యకలాపాల్లో చూపిస్తూ దుందుడుకుగా పోతూ జీవితాలను ఫణంగా పెడుతూ తల్లిదండ్రులకు ఆవేదనను మిగులుస్తున్నారు. విద్యార్థులు ఉత్తమ విద్యావంతులుగా, ఉత్తమ పౌరులుగా ఎదగాలంటే ఈ సమాజానికి వివిధరంగాల్లో విశేష కృషి చేసిన గొప్ప గొప్ప మేధావులు, శాస్త్రవేత్తలు, తత్త్వవేత్తల జీవితాలను చదివి ప్రేరణ పొందాలని సూచించారు. విద్యార్థులు తాము ఎన్నుకున్న గోల్ ను చేరుకునేదాకా విశ్రామించకూడదని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ కార్యదర్శి తేరాల యుగంధర్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు, పెద్దలు, గురువులపట్ల గౌరవభావం పెంచుకోవాలని, సెల్ ఫోన్ కు దూరంగా ఉండండి, తాతయ్యలకు, అమ్మమ్మ, నానమ్మలకు దగ్గరకండి అని సూచించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సుజాత అధ్యకత వహించగా అధ్యాపకులు రాజేంద్రప్రసాద్, శోభారాణి, స్వరూప, సమీనా, రాజ్ కుమార్, సంధ్యారాణి, సత్యనారాయణ, హిందూజ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా వెంకటేశ్వర స్వామి వారి వార కల్యాణం

స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్) అక్టోబర్ 25,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం ప్రారంభం కావడంతో వివిధ గ్రామాల నుండి ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిదంగా శనివారం స్వామి వారి వార కల్యాణం వేదమంత్రోచ్చరణలతో అర్చకులు వైభవంగా కన్నుల పండుగలాగా నిర్వహించారు. భక్తులు ఆనందగా కల్యాణ ఉత్సవాన్ని తిలకించారు.ఈ కార్యక్రమంలో భాగంగా దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ఆలయ ఈవో బి.లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో. జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్ , ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, అన్నప్రసాద దాతలు పులుకూరు కోటేశ్వరరావు పద్మజ,రాపర్తి శ్రీకాంత్ శిల్ప ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



కాటారం, అక్టోబర్ 25, మేజర్ సూర్య న్యూస్: శనివారం నాగుల పంచమి సందర్భంగా కాటారం మండలంలో మహిళలు నాగుల చవితి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని నాగదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పాముల పుట్ట వద్ద పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ నాగుల చవితి రోజున పుట్టలో పాలు పోయడం అనాదిగా వస్తున్న ఆచారం అని, ఈ పూజల వల్ల సకల దోషాలు తొలగిపోతాయని పురాణాలు చెబుతున్నాయని తెలిపారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### సీఐ దగ్గు మల్లేష్



చిట్యాల, అక్టోబర్ 25 మేజర్ న్యూస్: విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సేవలు మరువలేని స్థానిక సీఐ దగ్గు మల్లేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా విద్యార్థులతో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ దగ్గు మల్లేష్ మాట్లాడుతూ పోలీసులు, దేశ సైనికులు ప్రజల దేశ రక్షణ కోసం విధులు నిర్వహిస్తూ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పని చేస్తున్నారని అన్నారు. పోలీసు వ్యవస్థ గురించి నేరుగా తెలుసుకునేందుకు ఓపెన్ హౌస్ ఒక అద్భుతమైన అవకాశం అని పేర్కొన్నారు. ఎస్సై శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు పోలీసుల పని తీరు, విధులు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర పై అవగాహన పెంచుకోవాలన్నారు. పోలీసు పరికరాల ప్రదర్శన, పోలీసులు ఉపయోగించే వివిధ రకాల ఆయుధాలు, కమ్యూనికేషన్ పరికరాలను విద్యార్థులకు ప్రదర్శించారు. పోలీస్ స్టేషన్లో రోజు వారీ కార్యకలాపాలు, రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు ఇతర అంశాలను వివరించారు. సామాజిక భద్రతపై ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాలు, మహిళా భద్రత (షీ టీమ్స్), రోడ్డు భద్రత వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండవ ఎస్ఐ హేమలత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మాధవరావుపల్లి అంగన్వాడీలో పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమం

గణపురం,రూరల్ అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మాధవరావుపల్లి కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో శనివారం పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి డబ్ల్యు ఓ మల్లీశ్వరి హాజరై మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతోపాటు ఆటపాటలతో కూడిన నాణ్యమైన విద్యా





బోధన జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మల్లీశ్వరి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి లక్ష్మి, అంగన్వాడీ టీచర్ ,ఏ దివ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన బిజెపి నాయకులు

గీసుగొండ అక్టోబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని మచ్చాపూర్ గ్రామానికి చెందిన పాలగుల సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. కాళీ ప్రసాద్ ఆదేశాల మేరకు బీజేపీ గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కందికొండ ప్రదీప్,జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లం కేదారి,మాన్ కి బాత్ మండల కన్వీనర్ కోట శివకుమార్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు రమేష్



నాయక్,కొంగర రంజిత్,మర్రి కుమార్, కంబాల రాజు,కోట ఏలీయా,కొత్తపెళ్లి యుగేందర్,చల్లా రమేష్,కందారి మురళీ, పొన్నాల మహేందర్,భూషణ్ ,పొన్నాల నిఖిల్,అభిలాష్,బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా నాగుల చవితి వేడుకలు

- నాగేంద్ర స్వామిని దర్శించుకున్న వేలాది మంది మహిళలు
- ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి



మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 25, మేజర్ న్యూస్(సూర్య): నాగుల చవితి పండుగ సందర్భంగా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డులో నాగేంద్ర స్వామి గుడి వద్ద వేలాది మంది మహిళలు భక్తులు పాల్గొని నాగేంద్ర స్వామిని దర్శించుకుని పుట్టలో పాలు పోసి భక్తిశ్రద్ధలతో భగవంతుని వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి నాగేంద్ర స్వామి గుడి కమిటీ బాధ్యుడు నీలం శ్రీనివాస్ నువ్వు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వేలాది మంది మహిళలు పాల్గొంటున్నారని వీరందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ ఎంపీ బలరాం నాయక్ సహకారం అందించి గుడి అభివృద్ధికి తోడ్పడాలన్నారు గుడి ఎండోమెంట్లో ఏర్పాటు చేసేందుకు ఇక్కడున్నటువంటి అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని తెలిపారు ఈ సందర్భంగా అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాస్ విద్యాసాగర్ గుంటి శ్రీధర్ వెంకటేశ్వర్లు పెరుగు కుమార్ రేశ పల్లి నవీన్ గాదం శ్యాంప్రసాద్ యాదవ్ సరోజినీ పెరుగు మనోహర్ పల్లవి మాధవి శోభ మహిళలు గుడి బాధ్యులు పాల్గొన్నారు.





## ఘనంగా నాగుల చవితి వేడుకలు





బయ్యారం మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 25 : బయ్యారం మండల కేంద్రంలోని శ్రీ కోదండరామ దేవాలయంలో కార్తీక మాస నాగుల చవితి సందర్భంగా జంట నాగేంద్ర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కృపతో నాగుల చవితి వేడుకలు వైభవంగా నిర్వహించారు. భక్తులు జంట నాగులకు పంచామృత అభిషేకలు, ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన చార్యులు ఆలయం తరఫున శాస్త్రోక్తంగా పూజలు చేసి,దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.ఈ పూజ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గాదె కృష్ణ రెడ్డి, సెక్రటరీ కొల్లా వెంకటేశ్వరరావు, వైఎస్ రెడ్డి,పుట్టకుంట సత్తి బాబు,తిరుపతి రావు, దూదిపాళ్ళ రాజేష్, పూసులూరి మాధవరావు, గరెపల్లి శ్రీనివాస్, లింగయ్య, మహిళా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థిని మృతిపై యుఎస్ఎఫ్ఐ ఆగ్రహం

- ప్రిన్సిపాల్ పై చర్యలకు డిమాండ్

భీమదేవరపల్లి, అక్టోబర్ 25(మేజర్ న్యూస్ సూర్య): వంగర గురుకులంలోని పదో తరగతి విద్యార్థిని శ్రీ వర్షిత ఆత్మహత్య ఘటనపై యుఎస్ఎఫ్ఐ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థిని మృతికి గురుకుల ప్రిన్సిపాల్, కొంతమంది ఫ్యాకల్టీ సభ్యులు బాధ్యులని ఆరోపిస్తూ, వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. వంగర గురుకులంలో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆయన చెప్పారు. భోజనం నాసిరకంగా ఉంటుందని ప్రశ్నించిన విద్యార్థినిలను టార్గెట్ చేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. క్యాటరింగ్ కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై నాసిరకమైన భోజనం పెడుతోందని అన్నారు. తల్లిదండ్రులను కాలేజీలోకి అనుమతిం చకపోవడం, విద్యార్థులతో మాట్లాడనీయకపోవడం సరైంది కాదని పేర్కొన్నారు. వర్షిత ఉత్సాహవంతురాలు, చదువులో అగ్రగామిగా ఉండేదని సహ విద్యార్థినిలు పేర్కొన్నారని ఆయన తెలిపారు. ఆమె మరణం వెనుక ప్రిన్సిపాల్ వేధింపులే కారణమని విద్యార్థి సంఘం యుఎస్ఎఫ్ఐ అనుమానం వ్యక్తం చేస్తోందన్నారు. ఆ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిందితులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మంత్రి పొన్నం ప్రభాకర్ వంగర గురుకుల హాస్టల్‌ను సందర్శించి విద్యార్థినిల సమస్యలపై వారితో ప్రత్యక్షంగా మాట్లాడాలని, ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. వర్షిత కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలోని ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఆకుల మనోజ్, ఉపాధ్యక్షులు జయకృష్ణ, జ్ఞానేశ్వర్, మనోజ్, శశీ, మహేష్, కోటేష్, సన్నీ, విష్ణు పాల్గొన్నారు.




# బిజెపి పార్టీ ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుంది

- బిజెపి పార్టీ నాయకులు
- ఎలేంద్ర కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



నెల్లికుదురు అక్టోబర్ 25 మేజర్ న్యూస్(సూర్య) భారతీయ జనతాపార్టీ ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుందని బిజెపి పార్టీ నాయకులు అన్నారు.శనివారం మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన గొల్లపల్లి ఎలేంద్ర అనారోగ్యంతో మృతిచెందడంతో వారి కుటుంబానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు మదన్లాల్ పంపించిన 50కేజీల బియ్యాన్ని బిజెపి నాయకులతో కలిసి వేల్పుల సందీప్ అందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తోట రమేష్,రొయ్యల చంటి, తోట సురేష్, కుక్కల అరవింద్,భూక్య రవి ఉన్నారు.

# ఆత్మ గౌరవ మహా ప్రదర్శనను విజయవంతం చేయండి

- మహబూబాబాద్ జిల్లా ఎంఎస్పీ ఇన్చార్జి చిన్న సుబ్బారావు మాదిగ
- మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు సోమారపు లింగయ్య మాదిగ



దంతాలపల్లి,అక్టోబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య):దంతాలపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వీహెచ్పీఎస్,అనుబంధ సంఘాల సభ్యులతో ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు సోమారపు లింగయ్య మాదిగ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేశారు.సమావేశానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి ముమ్మిడి వరపు చిన్న సుబ్బారావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ దేశంలో ,రాష్ట్రంలో నేటికీ కుల వివక్షత కొనసాగుతుందనడానికి ప్రధాన సంఘటన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజె బిఆర్ గావాయి పై జరిగిన దాడినే ప్రధానంగా చూడాల్సిన అవసరం ఉంది, ఈ రోజు దేశంలో ఉండబడిన దళితులకు రక్షణ లేకుండా పోయిందడానికి సిజేపై జరిగిన దాడే ప్రధాన సాక్షిగా మనం చూడాల్సిన బాధ్యత ఉంది,పౌరులు,సమాజం,మేధావి వర్గం మ ముక్త కంఠతో సీజే పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించాలని కోరారు.అందులో భాగంగానే పద్మ శ్రీ అవార్డుగ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నవంబర్ 1న దళితుల ఆత్మగౌర ర్యాలీలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా కన్వీనర్ కందిపాటి బిక్షపతి మాదగ,మండల ఇంచార్జ్ కొత్తపల్లి మధు మాదిగ, యాసారపు కమలాకర్ ,నెమ్మది సరిత,సోమార్పు ఉప్పలమ్మ, సోమలక్ష్మి,యాసారపు నరేష్, విహెచ్పిఎస్ మండల నాయకులు నెమ్మది రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

- ఎమ్మెల్యే మురళి నాయక్
- కస్తూరిబా ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే
- మెను ప్రకారం భోజనం పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేసిన విద్యార్థులు
- ప్రిన్సిపాల్ వైఖరిపై సహచార ఉపాధ్యాయుల ఫిర్యాదు



కేసముద్రం,అక్టోబర్ 25: కేసముద్రం మండలం మహమ్మద్ పట్నం లోని కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ.. విద్య బోధన తీరు విద్యార్థుల సమస్యలపై ఆరా తీశారు. పలువురు విద్యార్థినీలు భోజనం సరిగా పెట్టడం లేదని ప్రభుత్వం ఇచ్చిన మెను ప్రకారం భోజనం పెట్టడం లేదని ఎమ్మెల్యే మురళి నాయక్ కు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. దీంతో ఎమ్మెల్యే మురళి నాయక్ వెంటనే స్పందించి పాఠశాల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.గత పది సంవత్సరాలు విద్యా వ్యవస్థ కుంటుపడిందని రేవంత్ సర్కార్ ఏర్పడ్డాక విద్యతోనే సమాజం అభివృద్ధి జరుగుతుందనే దృఢ సంకల్పంతో గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రేవంత్ సర్కార్ పెద్దపీట వేస్తుందని అన్నారు. గురుకులాలలో ఆశ్రమ పాఠశాలలో డైట్ మెనూ ఛార్జి పెంపు చేసి ఉపాధ్యా యుల రిక్రూట్మెంట్ చేపట్టడంతో పాటు మూతపడ్డ పాఠశాలలను తెరిపించడం ఇలా ఎన్నో విద్యాభివృద్ధి కార్య క్రమాలు చేపడుతున్నా కొంతమంది ఉపాధ్యా యుల పనితీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని అన్నారు. పాఠశాల నిర్వహణ ఉపాధ్యాయుల పనితీరు సరిగా లేని ఉపాధ్యాయుల పట్ల చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ కోరారు. కాగా ఎమ్మెల్యే ప్రతిరోజు విద్యాలయా లను ఆకస్మికంగా అతనికి చేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమం లో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, సీనియర్ నాయకులు బండారి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



## నాగుల చవితి రోజున నాగదేవత ప్రత్యక్షం

### -భక్తుల పూజలు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 25. మండలంలోని కోటగడ్డ పంచాయతీ పరిధిలో కాకతీయుల కాలం నాటి శివాలయం ఉంది.ప్రతి నాగుల చవితి రోజు నాగదేవతకు ఈ గుడిలో భక్తులు పాలు పోసి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది.శనివారం నాగుల చవితి సందర్భంగా భక్తులు శివాలయంలో శివలింగం,శివుడికి పాలు పోసి పూజల చేసిన సందర్భంగా గుడిలోకి నాగుపాము ప్రత్యక్షమై భక్తులకు కనువిందు చేసింది. అక్కడికొచ్చిన నాగుపామును చూసి భక్తులు మొక్కులతో పూజించి తరించారు.పురాతన ఆలయంలో కాకతీయ రాజుల కాలం నుండి పూజలందుకుంటున్న భక్తుల కోరిన కోర్కెలు తీర్చుతాయనే నమ్మకంతో భక్తులు ఎక్కువ సంఖ్యలో ఇక్కడికి వస్తారని ఆలయ అర్చకులు తెలిపారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం

### - చిన్నారులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్



దేవరుప్పుల అక్టోబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య) : దేవరుప్పుల మండల కేంద్రంలోని దాదాసాహెబ్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ హైదర్ కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం శనివారం వారి స్వగృహము నందు నిర్వహించగా ఆ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లొడంగి వెంకటేశ్వర్లు నాయకులు బబ్బూరి యాదగిరి షేక్ కమాల్ గోడిశాల యాకయ్య పార్టీ కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా భావం పెంపొందించుకోవాలి

### - ఎంఈఓ కాలేరు యాదగిరి

### - ఎంపీపీఎస్ అమీనాపురంలో విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణీ



కేసముద్రం,అక్టోబర్ 25: ప్రతి ఒక్కరూ సేవాభావం పెంపొందించుకోవాలని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీపీఎస్ అమీనాపురం పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పత్తి వీరస్వామి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డోలి హేమలత తన భర్త దివంగత డోలి వరదరాజు జ్ఞాపకార్థం పాఠశాలలోని విద్యార్థులకు టీ షర్ట్స్ అందజేయగా, కార్యక్రమానికి ఎంఈఓ కాలేరు యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ.. టీ షర్ట్స్ దాత డోలి హేమలతను అభినందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పత్తి వీరస్వామి మాట్లాడుతూ.. విద్యార్థులకు టీషర్ట్స్ బహూకరించిన డోలి హేమలతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలి

- విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు
- ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్
- ఎమ్మెల్యేను సన్మానించిన జిపిఓలు
- కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



కేసముద్రం,అక్టోబర్ 25: ప్రజా ప్రభుత్వంలో అధికారులు ఆయా శాఖల సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం చేస్తే ఎలాంటి వారైనా కఠిన చర్యలు తప్పవని,మండల అభివద్ధికి అధికారుల సమన్వయం కీలకమని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. శనివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో రైతు వేదికలో ఎంపీడీవో క్రాంతి కుమారి అధ్యక్షతన పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. సమీక్షా సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు, విద్యుత్, వ్యవ సాయ, పంచాయతీ రాజ్, రెవిన్యూ, అటవీ, నీటి పారుదల, రోడ్డు భవనాలు, వైద్యశాఖ, మిషన్ భగీరథ పలు శాఖలపై,ఆయా శాఖల అధికారుల పనితీరుపై సమీక్షించారు. పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు .మండలంలో పలు గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే మురళి నాయక్ అందజేశారు.రైతు వేదిక కార్యాలయంలో సమీక్ష సమావేశం అనంతరం కళ్యాణ లక్ష్మి 15 మంది లబ్దిదారులకు 1,501,740 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ... విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తున్న వారికి చర్యలు తప్పవని, కొంతమంది అధికారులు ధోరణి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని,వివిధ శాఖల్లో పని చేసే కొంతమంది అధికారులు సిబ్బంది ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు.గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వద్ద కార్యదర్శిలు డబ్బులు వసూలు చేస్తున్నారని అట్లాంటి కార్యదర్శులపై కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఇటీవల ప్రజా ప్రభుత్వం గ్రామాలలో సంక్షేమం కోసం గ్రామ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు జిపిఓలను నియమించినదని కార్యదర్శిలు జిపిఓలు కలిసి గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించాలని, పారదర్శకంగా విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావా లని కోరారు.ప్రతి నెలకు ఒకసారి తప్పనిసరిగా అధికారులతో రివ్యూ నిర్వహిస్తానని పురోగతిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని కోరారు.సమీక్షా సమావేశంలో పలు శాఖలకు సంబంధించిన పూర్తి నివేదికలను సమగ్రంగా అందజేయాల ని ఆయా శాఖల అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.మండలలోని వివిధ గ్రామాలలో గ్రామ పరిపాలన అధికారులుగా బాధ్యతలు చేపట్టిన వారు మండల కేంద్రానికి సమీక్ష సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, తహసీల్దార్ జి. వివేక్, ఎంపీడీవో క్రాంతి కుమారి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు, జిల్లా రోడ్డు ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, మాజీ పీసీసీ సభ్యులు గుగులోత్ దస్రు నాయక్, మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అయూబ్ ఖాన్, కేసముద్రం సీఐ సత్యనారాయణ, ఎస్సై క్రాంతి కిరణ్, ధరావత్ బాలు నాయక్ ,గండి శ్రీనివాస్ ,నూకల వెంకటేశ్వర్లు తో పాటు పలువురు జిల్లా,మండల పట్టణ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# కంప్యూటర్లు దొంగిలించిన ఏఎన్ఎం ఝాన్సీ అరెస్ట్ కోర్టుకు తరలింపు

దేవరుప్పుల అక్టోబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 16న జరిగిన దొంగతనం కేసులో ఒక మహిళ ఉద్యోగిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను శనివారం వెల్లడించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్న గూగులోతు ఝాన్సీ అక్టోబర్ 16వ తేదీ అర్ధరాత్రి విద్యాలయంలో కంప్యూటర్లను దొంగిలించినదని ఇట్టి విషయంలో స్పెషల్ ఆఫీసర్ పాలమాకుల సుకన్య స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం ఏఎన్ఎం గుగులోతు ఝాన్సీ ని కోర్టులో హాజరు పరచడం జరిగినదని ఎస్ఐ తెలిపారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు









లింగాలఘణపూర్ అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘణపూర్ మండల కేంద్రంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్, మాజీ మార్కెట్ డైరెక్టర్ బషిగంపల ఆంజనేయులు,ఆధ్వర్యంలో మండలం లోని నేలపోగుల,వడిచెర్ల, కొత్తపల్ల,గ్రామాలలో ఐకేపీ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. తదనంతరం మండల అధ్యక్షులు కొల్లూరి నర్సింహులు శివ కుమార్ మాట్లాడుతూ కష్టపడి పండించిన ధాన్యాన్ని దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు విక్రయించాలని దళారులను నమ్మి మోసపోవద్దని రైతులు తమ ధాన్యన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు.లింగాలఘణపూర్ కేంద్రంలో పీ.ఏ.సి.ఎస్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రన్ని తాసిల్దార్ రవీందర్,పీ.ఏ.సి.ఎస్ చైర్మన్ శ్రీశైలం తో కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి, మండల వ్యవసాయ అధికారి, పీ.ఏ.సి.ఎస్ సీఈఓ,రెవిన్యూ ఇన్స్పెక్టర్,ఇన్చార్జ్ ఏపిఎమ్,ఏఈవోలు,పంచాయతీ సెక్రెటరీలు,గ్రామ పాలన అధికారులు,పీ.ఏ.సి.ఎస్ డైరెక్టర్లు, మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు,సోషల్ మీడియా నాయకులు,,రైతులు, పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడే విశిష్టపర్వమే నాగులచవితి

## - కన్నుల పండుగగా నాగేంద్రుని దర్శించుకున్న భక్తులు

నెల్లికుదురుఆగస్టు25 మేజర్ న్యూస్(సూర్య) కార్తీక శుద్ధచవితి రోజుననాగుల చవితిని జరుపుకోవడం మన ఆచారంగావస్తోంది.మన శరీరమే నవరంధ్రాల పుట్ట,అందులో పాము రూపంలో ఉండేఉండలే శక్తిని ఆరాధించడమే నాగుల చవితిఅని అభయ ఆంజనేయస్వామి దేవాలయ అర్చకులు వెలకూచి చంద్రప్రకాష్ అన్నారు.. శనివారంమండల కేంద్రంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో కొలువైన నాగేంద్రస్వామిని దర్శించుకునిపూలు పండ్లు పాలతోస్వామివారిని అభిషేకించి ధూప దీప నైవేద్యాలతోనాగులచవితిప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వారికి పుట్టలో పాలుపోసి, ప్రదక్షణలుచేసినైవేద్యాలు సమర్పించిసర్పరాధన చేస్తారని అన్నారు. సర్పరాధన చేసినవారి వంశం తామరతంపరగా వర్ధిల్లుతుందని,నాగేంద్రుడిని ఆరాధించిన వారికిసకల శుభాలు కలుగుతాయని వివాహం కాని వారికి వివాహం సంతానం లేని వారికి సంతానం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రగతి పబ్లిక్ స్కూల్ యజమాన్యం గొట్టిముక్కుల ఆదిరెడ్డి వనిత దంపతులు, గ్రామస్తులు భక్తులు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# అనాధ వృద్ధుల ఆదరణ దినోత్సవం

- అనాథ వృద్ధులు,దివ్యాంగులకు నిత్యావసర సరుకులు,బట్టల పంపిణీ
- అనాథ వృద్ధులను చేరదిద్దాం
- ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్





దంతాలపల్లి,అక్టోబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలోని బాలవికాస స్వచ్ఛంద సంస్థ సేవా కార్యాలయంలో శనివారం జన వికాస ఆధ్వర్యంలో అనాధ వృద్ధుల ఆదరణ దినోత్సవం సందర్భంగా అనాథ వృద్ధులకు,దివ్యాంగులకు మూడు నెలలకు సరిపడు నిత్యావసర సరుకులు, బట్టలు, బ్యాగులు,స్వెట్టర్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుమాధవ్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ హాజరై నిత్యవసర సరుకులు,బట్టలు,బ్యాగులను 50 మంది వృద్ధులకు,12 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథ వృద్ధులు,దివ్యాంగులను చేరదియాలని అన్నారు. అనాథ వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం ఎంతో పుణ్యమని వారు అన్నారు. తల్లిదండ్రులను సరిగా చూడని ఈ రోజుల్లో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో చేరదీయడం హర్షనీయమన్నారు ఇలాంటి సేవలను బాలవికాస సంస్థ 25 సంవత్సరాల నుండి చేపట్టడం గొప్ప విషయమని కొనియాడారు.రాబోవు రోజుల్లో ఎన్నో కార్యక్రమాలు కొనసాగించేలా చూడాలని అన్నారు.జన వికాస ప్రాజెక్టు కో ర్డినేటర్ అమూల్య మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో బాల థెరిస్సా జింగ్రాస్ బాలవికాస సంస్థను స్థాపించి వారి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మహిళా ప్రోగ్రాం,రైతుల కోసం సేంద్రియ వ్యవసాయం,గ్రామాల్లో మంచినీటి ట్యాంకులు, బోర్ వెల్స్, వాటర్ ప్లాంట్ లు,శిక్షణ తరగతులు మొదలైన కార్యక్రమాలను చేపట్టి అనాధ వృద్ధులు,పిల్లలు మహిళల అభివృద్ధి వారిలో చైతన్యం కోసం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్లు కందునూరి సుకన్య, మార్గం శోభ,గుగ్గిల స్వర్ణలత, గుగ్గిళ్ళ స్వరూప, చిలుకమారి యాకలక్ష్మీ,దాతలు కిరణ్ కుమార్, గాదె అశోక్ రెడ్డి,జలగం సతీష్ గౌడ్,వీరబోయిన సుధాకర్, రాగిడి రజిత రాగిడి జ్యోతి, అల్లిరాజు,కటకం నరేందర్,ఉత్తేమ్ ఉపేందర్, కస్తూరి విజయ,చల్లమల్ల ఉపేంద్ర ,వీరబోయిన సంధ్యారాణి, యాకయ్య, వీరన్న, ఇందిర, స్వప్న,అఖిలేషరెడ్డి,పద్మజ వెంకట నారాయణ రెడ్డి ,విలేజ్ లీడర్స్ వెంకటరత్నం, చాంద్వి, నాగలక్ష్మి, సోమక్క, శోభ,ఎల్లమ్మ పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



దేవరుప్పుల అక్టోబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల సురంజన్ రెడ్డి కుమారుడి పెళ్లి వేడుకలో భాగంగా పెళ్లి కొడుకు చేయు వేడుక కార్యక్రమం శనివారం హైదరాబాదులో నిర్వహించగా పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి సుఖసంతోషాలతో నిండిన దాంపత్య జీవితం కలగాలని ఆశీర్వచనాలు అందించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే తండ్రి మామిడాల తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్నేహితులు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులకు ఆశీర్వాదాలు అందించారు.

## నమస్తే తెలంగాణ కార్యాలయంపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- ఆత్మకూరు ప్రెస్ క్లబ్ సభ్యులు పెరుమాండ్ల శ్రీనివాస్**



ఆత్మకూరు,అక్టోబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): సమాజంలో జరుగుతున్న పరిణామాలపై నాలుగవ కన్నుగా వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి కానీ బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదని ఆత్మకూరు ప్రెస్ క్లబ్ సభ్యులు పెరుమాండ్ల శ్రీనివాస్ అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా,ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్ధతి కాదని హితువు పలికారు.తక్షణమే పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన వారిని అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని,దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భావ ప్రకటన స్వేచ్ఛ పై దాడి సరికాదని, అధికార పార్టీ నేతలు సంయమనం పాటించాలని మీడీయాపై దాడులను ప్రోత్సహించటం సరికాదని వారికి హితువు పలికారు.

## పద్మశాలి కార్తీకమాస సామూహిక వనమాహెూత్సవాన్ని విజయవంతం చేయాలి

**- జిల్లా ప్రధాన కార్యదర్శి దిడ్డి రమేష్**

శాయంపేట,అక్టోబర్ 25,మేజర్ న్యూస్ సూర్య : నవంబర్ 9న శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగే పద్మశాలి కుల బాంధవుల కార్తీకమాస సామూహిక వనభోజన మహెూత్సవాన్ని పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొ ని విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దిడ్డి రమేష్ కోరారు.శనివారం మండల కేంద్రంలోని చేనేత సంఘ భవనంలో కార్తీక మాస సామూహిక వనభోజన మహెూత్సవ పోస్టర్ ను కుల బాంధువులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 9వ తారీకు ఆదివారం రోజున హనుమకొండ జిల్లా పద్మశాలి కుల బంధువుల కార్తీకమాస వనభోజన మహెూత్సవాన్ని జిల్లా పద్మశాలి సంఘ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 8 గంటల 30 నిమిషాలకు గణపతి పూజతో ప్రారంభమయి, పుణ్యా వచనం, నవగ్రహ పూజ, శ్రీ మార్కండేయ పూజ, గాయత్రి పూజ, హెూమం, భద్రావతి బావణా ఋషి స్వామి పూజ, దాత్రి నారాయణ పూజ అనంతరం శివాభిషేకంతో ముగుస్తాయని తెలిపారు. తదనంతరం 11:30 నిమిషాలకు సమావేశం మరియు సంస్కృతిక కార్యక్రమాలు, సన్మానాలు, బహుమతి ప్రధానం ఉంటుందని అన్నారు. సాయంత్రం 6 గంటలకు ఆశీర్వచనం, మహా మంగళహారతి అనంతరం మండప ఉద్వాసన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని పద్మశాలి కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు వంగరి సాంబయ్య, ప్రధాన కార్యదర్శి సామల ధనంజయ్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు మామిడి శంకర్ లింగం, గ్రామ శాఖ అధ్యక్షులు బాసని ప్రకాష్, మహిళా అధ్యక్షురాలు బాసని శాంత,ప్రధాన కార్యదర్శి మంత్రి రమేష్ బాబు, పద్మశాలి నాయకులు చిందం రవి, వలుపదాసు చెంద్రమౌళి, బాసని నవీన్, బూర లక్ష్మినారాయణ, కొండ ముకుందం, దిడ్డి ప్రభాకర్,తుమ్మ ప్రభాకర్, రంగు ఐలుమల్లు, సాంబారి జెనార్ధన్ పాల్గొన్నారు.



## దశ దిన కర్మకు హాజరైన మండల అధ్యక్షులు సిద్దెన రమేష్



చెన్నారావుపేట అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య అమీనాబాద్ గ్రామానికి చెందిన ఎర్ర సుగుణమ్మ ఇటీవల మరణించగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వ గృహానికి  చేరుకొని ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులైన వెంకట్ రెడ్డి, మల్లా రెడ్డి లను పరామర్శించారు.. ?ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అశోక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్,మాజీ ఉప సర్పంచ్ ఊరుగొండ లింగస్వామి,దయ్యాల లింగమూర్తి,భూక్య బద్రు,బండి సారయ్య,భూక్య హనుమ,దామోదర్,చిరంజీవి ,సూర్య,రాజు,గోన స్వామి,కడుదూరి రఘు తదితరులు పాల్గొన్నారు...

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే మురళి నాయక్
- మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి మార్క్ ఫెడ్ మొక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే
- కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



కేసముద్రం,అక్టోబర్ 25: కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో ప్రభుత్వ రంగ సంస్థ మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వ్యాపారస్తులు రైతులను మోసం చేయొద్దని, మార్కెట్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాల న్నారు. రైతులు మార్కెట్ కు ధాన్యం తీసుకొచ్చే టప్పుడు శుభ్రం చేసి తీసుకు రావాలని ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు.రైతులు ఎండనక వాననక ఎంతో కష్టపడి పంటలను పండించి ప్రభుత్వం కల్పిస్తున్న కనీస మద్దతు ధరతో అమ్ముకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే మురళి నాయక్ తెలిపారు. రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. మొక్కజొన్న 14 శాతం తేమతో క్వింటాలకు రూ. 2400 ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించిందని ఎమ్మెల్యే తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుంది అన్నారు.మొక్కజొన్నలు,పత్తి,వరి,మిర్చి, రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులు నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందనీ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వము ఈ రాష్ట్రంలో 22 నెలల కాలంలో చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, బిఆర్ఎస్ నాయకులు ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసిన ఈ తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 24 గంటలు రైతులకు కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల కరెంటు మాఫీ, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు,10 లక్షల ఆరోగ్యశ్రీ, మహిళలకు జీరో వడ్డీకి రుణాలు, సన్న వడ్లకు బోనస్ ఎన్నో పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. గత యాసంగి, ప్రస్తుత వర్షాకాలం పంటలకు ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇవ్వబోతుంది అన్నారు.వ్యవసాయం చేయడంలో రైతును మించిన అనుభవజ్ఞుడు ఎవరు లేరు అన్నారు. ఈ భూమిలో ఏ పంట పెడితే పండుతుందో రైతు ఆ మట్టిని బట్టి చెప్పుతాడు అన్నాడు.త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సైతం ప్రారంభించి గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం కొనడం జరుగుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు స్వయాన రైతు అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతినిత్యం రైతుల కోసమే ఆలోచన చేస్తూ వారి సంక్షేమం కోసం ఎన్నో గొప్ప గొప్ప మార్పులు తీసుకొ స్తున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, తహసీల్దార్ జి.వివేక్, ఎంపీడీవో క్రాంతి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,జిల్లా రోడ్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న ,కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, మార్కెట్ డైరెక్టర్ ఓలం రమేష్, గండి శ్రీనివాస్, మహమ్మద్ తాజుద్దీన్ తో పాటు పలువురు పార్టీ నాయకులు,వ్యాపారులు, కార్మిక సంఘం నాయకులు,మార్కెట్ అధికారులు పాల్గొన్నారు.



# కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలి

- కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి
- పనులు చేస్తూ ప్రమాదంలో మరణించిన కొమ్ములు కుటుంబానికి 25లక్షల నష్ట పరిహారం ఇవ్వాలి
- కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉన్నత ఉద్యోగం ఇవ్వాలి
- నష్టపోయిన కుటుంబానికి నర్సంపేట పట్టణంలో 300 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి



నర్సంపేట అక్టోబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షురాలు గన్నారపు సరోజన భర్త కొమ్ములన్న నిన్న పారిశుధ్య నిర్వహణ పనులు నిర్వహిస్తూ ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ ఈరోజు అర్ధరాత్రి 2 గం.లకు మరణించడం జరిగింది. సరోజనమ్మ కుటుంబానికి మా సంఘం నుండి ప్రగాఢ సహానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తున్నాము. నర్సంపేట పట్టణంలో కొమ్ములు పారిశుధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న సందర్భంలో వర్షం వచ్చి ఆకస్మికంగా ఫిట్స్ రావడంతో మురుగు కాలువలో పడిపోయి.ఎవరూ గమనించకపోవడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయి.దారిన పోయేవారు గమనించి హాస్పిటల్ లో చేర్పించడంతో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం 2 గం.లకు చనిపోయాడు ఈ ఘటన స్థానికంగా అందరిని కలిసివేసింది. దానితో సరోజనమ్మ కుటుంబం ఒక పెద్ద దిక్కును కోల్పోయింది(వారికి ఇద్దరు కూతుళ్లు దీపిక,దివ్య,ఒక కొడుకు భరత్ ఉన్నారు). కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఒక కుటుంబ సభ్యున్ని కోల్పోవడం చాలా బాధాకరం. కొమ్ములు ఒక పారిశుధ్య కార్మికునిగా సమాజానికి గొప్ప సేవ చేశాడు.ఈ దేశంలో పరిసరాల పరిశుభ్రత గురించి మాట్లాడే సోకాల్డ్ అగ్రకులాలు, అగ్రవర్ణాలు ఒక్కరోజైనా పారిశుధ్య పని చేశాయా,ప్రస్తుతమైనా చేస్తాయా అంటే చెయ్యవు అనే సమాధానం ఎవ్వరైనా చెప్తారు.అయితే సమాజంలో పారిశుధ్య నిర్వహణ బాధ్యత కేవలం అట్టడుగు అంటరాని కులాలదేనా, మిగతా పై కులాలు ఆ బాధ్యత ఎందుకు పడడంలేదు అనే ప్రశ్నను ఎవరికి వారు వేసుకోవలసిన అవసరం ఉంది. అంతేకాదు ఈ దేశంలో కులం లేదు అనేవాళ్లు వారి వారి కులంలో ఉన్న పేదలైనా ఇంతవరకు పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్నారా ఇప్పటికైనా పని చేయడానికి సిద్ధపడతారా అంటే సమాధానం స్పష్టమే. దేశవ్యాప్తంగా ఉన్న నగరాలు, మున్సిపాల్టీలు,గ్రామ పంచాయితీలు సులభ్ కాంప్లెక్సులలో ఎవరు పని చేస్తున్నారు,వారు ఏ కులాలకు చెందిన వారు,ఎవరూ చేయలేని, అందరూ ఛీదరించుకునే ఆ పనులను వారే ఎందుకు చేస్తున్నారు,పారిశుధ్య పనులు చేయడానికి వారే ఎందుకు పూనుకుంటున్నారు,పారిశుధ్య పనులలో మాకు రిజర్వేషన్లు కావాలని అగ్రకులాలు, అగ్రవర్ణాలు ఎందుకు అడగడంలేదు,రిజర్వేషన్లు ఇస్తే ప్రతిభ దెబ్బతింటుందని రోడ్లు ఊడ్చి,చెప్పులు తూడ్చి,పాయకానలు కడిగి నిరసనలు తెలిపిన వారికి ఈ.డబ్ల్యూ. ఎస్ రిజర్వేషన్లు తీసుకునే నైతిక హక్కు ఉందా,ఈ.డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్లు తీసుకుంటున్న వారైనా పారిశుధ్య నిర్వహణ పనులకు పూనుకుంటారా,ఇవన్నీ సమాజం ముందు ఉన్న ప్రశ్నలు.ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతకవలసిన అవసరం అగ్రవర్ణాలు, అగ్రకులాలు, అగ్రవర్గాలు ఎలాగు తీసుకోవు.ఈ సామాజిక రుగ్మతను ఎదుర్కొంటున్న కులాలలోని మధ్య తరగతి బుద్ధిజీవులు,ఇతర ప్రజాస్వామిక వాదులైనా సమాధానాలు వెతకాలి.పారిశుధ్య పని చేస్తూ ప్రమాదానికి గురై మరణించిన కొమ్ములు లాంటి వ్యక్తులకు జరిగిన అన్యాయం మిగతా వారికీ జరుగకుండా ఉండేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలని దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు తగిన న్యాయం చేయాలని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి డిమాండ్ చేస్తుంది అని తెలిపారు.

# పద్మశాలీల కార్తీకమాస వనభోజన పోస్టర్ ఆవిష్కరణ

కమలాపూర్ అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : నవంబర్ 9 ఎర్రగట్టు గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించే పద్మశాలి కుల బాంధవుల కార్తీక మాస సామూహిక వనభోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రాంత అఖిలభారత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం పిలుపునిచ్చారు. శనివారం కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాలులో కమలాపూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బొప్పా శివ శంకర్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం అనంతరం కార్తీక మాస వనభోజన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆనందం మాట్లాడుతూ స్నేహభావం, సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేందుకు, పద్మశాలీల ఐక్యతను సమాజానికి చాటేందుకు నిర్వహిస్తున్న కార్తీకమాస వనభోజన కార్యక్రమానికి కమలాపూర్ మండలం నుండి పద్మశాలి కులస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ విజయవంతానికి పద్మశాలి పరపతి సంఘాలు నిర్వహణ కమిటీకి తోడు నిల్వాలని, ఆర్థికపరమైన చేయూత నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, కన్వీనర్ గడ్డం భాస్కర్, కో కన్వీనర్ వైద్యం రాజగోపాల్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరాండ్ల కృష్ణ ప్రసాద్, జిల్లా మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఉపాధ్యక్షులు పోరండ్ల రమేష్,వెంగళ వేణుగోపాల్, తుమ్మ శోభన్ బాబు, గైని సత్యనారాయణ, శంకరయ్య, ఆడెపు శ్రీకాంత్, రాంబాబు, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.



# సైబర్ క్రైమ్, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు




చెన్నారావుపేట అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామంలో శనివారం శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు సైబర్ క్రైమ్ అలాగే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, ఎఫ్ఎంసీ జిల్లా కోఆర్డినేటర్ భాస్కరరావు, జిల్లా హెచ్ఎంటి రవీందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్క బ్యాంక్ ఖాతాదారులు చాలా జాగ్రత్తగ, అప్రమత్తంగా ఉండాలని, యువకులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సైబర్ నేరగాళ్ళ వలలో పడి బారిమొత్తంలో డబ్బులు నష్టపోతున్నారని, కావున ప్రతి ఒక్కరూ సైబర్ నేరలపై అవగాహన పొంది అప్రమత్తంగా ఉండాలని కోరారు.కార్యదర్శి ప్రమీల మాట్లాడుతూ: గ్రామాలలో యువకులతో పాటు సెల్ ఫోన్ వాడే ప్రతి ఒక్కరు పలు సందర్భాల్లో వాళ్లకు తెలియకుండానే తెలియని వ్యక్తులకు వ్యక్తిగత విషయాలు పంపిస్తున్నారని, వాట్సాప్ లో వచ్చే లింకులను నొక్కడం ద్వారా ఫోన్ హ్యాక్ కావడం కొన్ని సందర్భాల్లో డబ్బులు సైతం ప్రజలు పోగొట్టుకుంటున్నారని, ఇటీవల కాలంలో గ్రామంలో ఆన్లైన్లో షాపింగ్ పేరుతో




ఒకరు డబ్బులు సైతం పోగొట్టుకున్న విషయాన్ని గుర్తు చేసి సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరారు. సెల్ ఫోన్ లో బెట్టింగ్ యాప్లు, వీడియో గేమ్లు, ఇతర మోసపూరితమైన ఆప్ లు ఏర్పాటు చేసి విద్యార్థులను యువకులను ఆకర్షించి క్రమ క్రమగా తమ బ్యాంక్ ఖాతాల నుండి డబ్బులను కజేస్తున్నారనీ కావున తల్లిదండ్రులు సెల్ ఫోన్ కు విద్యార్థులను దూరంగా ఉంచి చదువుపై దృష్టి సాధించేలా సహకరించాలని కోరారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ ల పేరుతో అమాయకమైన ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి లక్షల రూపాయలు కాచేస్తున్నారని, కావున ప్రజలు గమనించి ఇలాంటి సందర్భాల్లో మీ సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని, డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు.అనంతరం అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్టి /ఆర్టి అకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల సి.ఎ.లు హైమ, రమేష్, సుజాత, సంఘాల అధ్యక్షులు పుష్ప, సుజాత, శాంత కుమారి, వ్యవసాయ అధికారి శశి కుమార్, మినీ బ్యాంక్ నిర్వాహకురాలు మమత, సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్, సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ కీర్తన, ఎస్.బి.ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గణేష్, కళాకారులు రాజేందర్, మధు, మహిళా సంఘాల సభ్యులు, బ్యాంకు ఖాతాదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలే కాంగ్రెస్ బలం

## – తక్కళ్లపెల్లి రవీందర్ రావు



నర్సంపేట అక్టోబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): ఖానాపూర్ మండలం అశోక్ నగర్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం అని అశోక్ నగర్ గ్రామ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశానికీ ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, నియోజకవర్గ కన్వీనర్ శ్రీ తక్కళ్లపెల్లి రవీందర్ రావు పాల్గొన్నాడు. అశోక్ నగర్ గ్రామ ప్రజల కష్ట సుఖాలు తెలుసుకున్నాడు.ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి పనిచేస్తేనే నియోజకవర్గంలోనే మెజారిటీలో మొదటి స్థానంలో ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానిక శాసనసభ్యులు నర్సంపేట శ్రీ దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ కార్యకర్తల అభిష్టం మేరకు అభ్యర్థులను బరిలో నిలిపి కాంగ్రెస్ సత్తా మరొమారు చాటుదామని అశోక్ నగర్ గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎంతో రుణపడి ఉన్నదని, అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందరికి అందుతాయని, కార్యకర్తలు ఐక్యంగా ఉండాలని,కార్యకర్తకు కష్టం వస్తే నేను, నాతో పాటు నాయకులు అందరికి అందుబాటులో ఉంటమని కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కార్యకర్తల పార్టీ, కార్యకర్తలే పార్టీకి కొండంత బలం అని అన్నారు. సమావేశంలో అశోక్నగర్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్ది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బండి సంజీవ, బీసీ సెల్ అధ్యక్షుడు కదురు సారయ్య, ఉపాధ్యక్షుడు గాలి మల్లయ్య, ఎస్. సి సెల్ అధ్యక్షుడు జాడి వెంకటేష్, ఉపాధ్యక్షుడు యాకస్వామి, మాజీ వార్డు మెంబర్లు ప్రవీణ్,బుర్ర వినోద నారాయణ, యూత్ అధ్యక్షుడు కుస మునిందర్, ఉపాధ్యక్షుడు దొడ్డ మురళి, ఎస్. టీ సెల్ అధ్యక్షుడు పెనుక వెంకన్న,మైనారిటీ నాయకుడు ఎం.డీ సమ్మద్, ఇర్ప వీరస్వామి గుండ్ల యకయ్య, బొంపెల్లి అనిల్ రావు, బుర్ర మురళి, అలువాలా రమేష్, నడిపెల్లి సంపత్ రావు, నంపెల్లి కట్టయ్య, దుస్స కుమార్, పోలు రమేష్, గుగ్గిళ్ల నర్సింహా చారి, జిల్లోజు వెంకన్న సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వైభవంగా నాగుల చవితి వేడుకలు



శాయంపేట, అక్టోబర్ 25, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ మచ్చగిరి స్వామి దేవాలయ ప్రాంగణంలోని నాగేంద్ర స్వామి గుడిలో నాగుల చవితి వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు నాగదేవత విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి దంపతులు పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు నాగదేవతను దర్శించుకొని పుట్టలో పాలు పోసి తమ కోరికలు నెరవేర్చాలని నాగదేవతలు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బాసని ధనలక్ష్మి దంపతులు, శివ నాగరాజు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల చవితి పూజలు





కాజీపేట అక్టోబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ గ్రామంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ మెట్టుగుట్ట దేవస్థానము లో తేది. 22.10.2025 నుండి 20.11.2025 వరకు నిర్వహించబడు కార్తీక మాసోత్సవాలలో భాగంగా 25.10.2025 శనివారం రోజున నాగుల చవితి సందర్భంగా కుజ, కాల సర్ప దోషాలతో బాధ పడుతున్న సర్వజనులకు లోక కళ్యాణార్థం ఆలయ ప్రాంగణంలో గల శ్రీ నాగేంద్రస్వామి వారికి ఫల, పంచామృతాలతో అభిషేకం నిర్వహించిన తదుపరి శ్రీ విజయ గణపతి స్వామి వారి ఆలయం వద్ద గల పుట్టకు వల్మీక పూజ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారిని దర్శించి, అభిషేకం చేసిన తదుపరి పుట్టలో పాలు పోసి మొక్కులు సమర్పించుకున్నారు. తదుపరి శివ కేశవులకు వైభవంగా ఆకాశ దీపోత్సవం నిర్వహించి అనంతరం శివాలయంలో శ్రీ స్వామి వారికి ప్రదోషకాల రుద్రాభిషేకం, నీరాజన మంత్రపుష్పం, నక్షత్ర హారతి, రాజోపచార పూజలు, పవళింపుసేవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాలు ఆలయ కార్యనిర్వహణాధి కారులు ఆర్.సునీత, యస్. సత్యనారాయణ ఆధ్వర్యంలో అర్చకులు రాగి చేడు అభిలాష్శర్మ, పరాశరం విష్ణు వర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారా యణ శర్మ చే నిర్వహించగా ఆలయ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దేవుడి కృపకు పాత్రులయ్యారు. అదేవిధంగా కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా ఉదయం శ్రీ మెట్టు రామలిం గేశ్వర స్వామి వారికి ఫల పంచామృతాలతో మహా రుద్రాభిషేకం తదుపరి హారతి అనంతరం భక్తు లకు దర్శనం కల్పించబడును. ప్రదోషకాలంలో ఆకాశ దీపోత్సవం, రుద్రా భిషేకం, నీరాజన మంత్ర పుష్పం, నక్షత్ర హారతి, చతుర్వేద స్వస్తి, రాజో పచార పూజలు, పవళింపు సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించబడును. కావున ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనిదేవదేవుడు ఆశీస్సులు అందుకోవాలని కార్యనిర్వహణఅధికారి కోరారు.

# చివరి గింజ వరకు కొంటాం

- రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం
- వర్షాకాలం సంబంధించి రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు ఉంటుందని అంచనా
- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచన..
- ధాన్యం కొనుగోలు సెంటర్ ను ప్రారంభించిన ప్రణవ్




కమలాపూర్ అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : వర్షాకాలం సీజన్ కు సంబంధించి రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరుగుతాయని ప్రభుత్వం అంచనా వేసిందని,దానికి తగ్గట్టుగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం కమలాపూర్ మండల పరిధిలోని ఉప్పల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రణవ్ బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉందని,దళారులను నమ్మి మోసపోవద్దని,వర్షాకాలం సంబంధించి టార్పాలిన్ కవర్లు,బార్దాన్ సంచలను సిద్ధం చేసుకోవాలని ఇప్పటికే అధికారులకు సూచనలు చేశామని తెలిపారు. సోమవారం నుండి పూర్తిస్థాయిలో కొనుగోళ్లు ప్రారంభం అవుతాయని,దానికి అనుకూలంగా మిల్లర్లతో కూడా మాట్లాడామని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. చివరి గింజ వరకు కొంటామని హామీ ఇచ్చారు. శుక్రవారం భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో హుజురాబాద్ మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిత అనే బాలిక ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని,దీనిపై ఇప్పటికే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచారణకు ఆదేశించారని నివేదిక రాగానే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.బాలిక మృతదేహాన్ని అడ్డుపెట్టుకొని కౌశిక్ రెడ్డి చేసిన ధర్నా చూస్తే సభ్య సమాజం తలదించుకునేలా ఉందని,పాప చనిపోయి పుట్టెడు దుఃఖంలో తల్లిదండ్రులు ఉంటే దీన్ని కౌశిక్ రెడ్డి అదునుగా తీసుకొని పోస్ట్ మార్టం అయిన తర్వాత బాలిక మృతదేహాన్ని అంబేద్కర్ చౌరస్తాలో పెట్టి ధర్నా చేయడం నీచమైన రాజకీయమని,అప్పుడు ఓట్ల కోసం సెంటిమెంట్ వాడుకున్నాడని,ఇప్పుడు శవరాజకీయాలను కౌశిక్ రెడ్డి ప్రోత్సహిస్తున్నాడని మండిపడ్డారు. కౌశిక్ రెడ్డి లాంటి దౌర్భాగ్యపు ఎమ్మెల్యే ను దేశంలో ఇంతవరకు చూడలేదని అన్నారు. కౌశిక్ రెడ్డికి అంతలా సహాయం చేయాలి అనుకుంటే నేరుగా అధికారులతో మాట్లాడి సహాయం చేయాలి కానీ ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం మంచిదికాదని అన్నారు. ఓటు చోరీ జరిగిందని ఆరోపించిన కౌశిక్ రెడ్డికి ఎన్నికల సంఘం గట్టిగా బుద్ధి చెప్పిందని,చెంప చెల్లుమనేలా సమాధానం ఇచ్చిందని ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి బుద్ధి మార్చుకోవాలని హితవు పలికారు. ఎన్నికల సంఘం గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇదే ఓట్లు ఆ అపార్ట్మెంట్ లో ఉన్నాయని సమాధానం ఇవ్వగా బిఆర్ఎస్ నాయకులు తెల్లమొహం వేశారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, వైస్ చైర్మన్ ఐలయ్య గౌడ్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాలసాని రమేష్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



# అధికారులపై ఎమ్మెల్యే గరం

- రివ్యూ సమావేశంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం పేరుతో రైతు వేదికలో ఫ్లెక్సీ ఏర్పాటు
- సమావేశంలో మండల విద్యాశాఖ అధికారికి అవమానం
- మండల విద్యాశాఖ అధికారిని వేదిక పైకి ఆహ్వానించని వైనం
- విద్యాశాఖ అధికారి నెల జీతం కట్ చేస్తానని ఎమ్మెల్యే హెచ్చరిక
- రివ్యూ మీటింగ్ అంటే తమాషాన అని అధికారులపై ఎమ్మెల్యే మండిపాటు





ఇనుగుర్తి, అక్టోబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం పలు శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే మురళి నాయక్ మండిపడ్డారు. వివరాల్లోకి వెళితే ఎమ్మెల్యే రివ్యూ సమావేశాన్ని అధికారులు శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసి వేదికపై మాత్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయం పేరుతో ఉన్న ఫ్లెక్సీని ఏర్పాటు చేసి మండల విద్యాశాఖ అధికారిని వేదికపై ఆహ్వానించకుండానే ఎమ్మెల్యే రివ్యూ సమావేశాన్ని ప్రారంభించారు.రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే మురళి నాయక్ పలు శాఖల అధికారులను మండలానికి సంబంధించి అభివృద్ధి పనుల గురించి ప్రశ్నించగా ఒక్కొక్క శాఖ అధికారులు వివరాలు వెల్లడించారు. ఇదే క్రమంలో సమయానికి విద్యుత్ శాఖ ఏఈ అందుబాటులో లేకపోవడంతో విద్యుత్ శాఖ సిబ్బందిపై ఎమ్మెల్యే మండిపడ్డారు. అంతేగాక ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు శాఖల మండల అధికారులతో నిర్వహించిన సమావేశానికి ఇనుగుర్తి మండల విద్యాశాఖ అధికారి హాజరు కాకపోవడంతో ఆమెపై మండిపడ్డారు. ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు సమగ్ర సమాచారం ఇవ్వకపోవడంతో మండల విద్యాశాఖ అధికారి నెల జీతం కట్ చేస్తానని హెచ్చరించారు.అయితే రివ్యూ సమావేశం కొనసాగుతున్న క్రమంలోనే ఇనుగుర్తికి చెందిన పలువురు తమకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలని,ఏ పనీ అర్థాంతరంగా ఉండకూడదని ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి అని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో రహదారి మరమ్మతులు, బావుల పునరుద్ధరణ, పంచాయతీ భవనాల నిర్మాణం వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు.గ్రామాలలో కార్యదర్శులు ప్రజలకు సేవలు అందించాలని గ్రామ ప్రజలు కార్యదర్శులపై ఫిర్యాదులు చేస్తున్నారని మీరు మీ అధికారాలను వినియోగిస్తే ఎలాంటి తప్పిదాలు ఉండవని మరొకసారి ఇలాంటివి రాకుండా చూసుకోవాలని ఏ చిన్న తప్పు అయినా క్షమించేది లేదని ఆయన కార్యదర్శులను హెచ్చరించారు. అదేవిధంగా పలు గ్రామాల వారీగా పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై సమీక్ష చేసి,అవసరమైన నిధుల విడుదలకు సంబంధించిన వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,ఎంపీడీవో పార్థసారథి, ఎమ్మార్వో తరంగిణి, ఆర్టిఏ మెంబెర్ రావుల మురళి, మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,ఏవో మహేందర్ జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

## - భక్తుల ప్రత్యేక పూజలు

దేవరుప్పుల అక్టోబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల వ్యాప్తంగా నాగుల చవితి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో నాగ దేవత పుట్ట వద్ద తెల్లవారు జామునుంచే భక్తుల సందడి కనిపించింది. పుట్టలో పాలు పోసి చల్లగా కాపాడాలంటూ వేడుకున్నారు. అధిక సంఖ్యలో స్థానికులు విచ్చేసి మొక్కిన మొక్కులు తీర్చుకొని వెళ్లారు. అలాగే ఇక్కడ మొక్కుకుని సంతానం కలిగిన దంపతులతో పాటుగా యువతి, యువకులు అధిక సంఖ్యలో రావడం విశేషం. చిన్నారులను పుట్ట వద్ద కూర్చోబెట్టి బూరెల వసంతం నిర్వహించారు. అనంతరం వారంతా ఆనంద కేరింతలతో బాణాసంచా కాల్చారు. దీంతో ఆలయ అర్చకులు పెద్దాపురం వెంకటేశ్వర శర్మ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ ఏర్పాట్లు చేశారు.







# విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**- విద్యాజ్యోతుల పథకం కింద ఎస్టీ విద్యార్థులకు ఇస్తానన్న ప్రోత్సాహక నిధులు ఇవ్వాలి**

**- డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయికుమార్, కోశాధికారి సూర్య ప్రకాష్**

కొత్తగూడ, అక్టోబర్ 25(మేజర్ న్యూస్ (సూర్య) : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో మండల ఇన్చార్జి దేవేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయికుమార్, కోశాధికారి సూర్య ప్రకాష్ హాజరై మాట్లాడుతూ, పెండింగ్లో ఉన్న 8000 కోట్ల రూపాయల స్కాలర్షిప్లను తక్షణమే విడుదలచేయాలని,ఇంటిగ్రేటెడ్ గురుకులం ఏర్పాటు చేయాలని అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో విద్యజ్యోతుల పథకం కింద ఎస్టీ విద్యార్థులకు పదవ తరగతి పాసైన గిరిజన విద్యార్థులకు 10 వేల రూపాయలు, ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులకు 15 వేల రూపాయలు,గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే 25 వేల రూపాయలు,పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే 1 లక్ష రూపాయలు, ఎంఫిల్, పిహెచ్డి పూర్తి చేసిన విద్యార్థులకు 5 లక్షల రూపాయలు ఇస్తానన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల రూపాయల కోట్ల రూపాయల స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేయాలని, ప్రతి మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేక విద్యావ్యవస్థ పూర్తిగా కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ మండల నేతలు నవీన్, విష్ణు, సుధీర్, సునీల్,భరత్,లోకేష్,దీపక్,మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.




## గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు



శాయంపేట, అక్టోబర్ 25, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కాట్రపల్లి గ్రామ పాఠశాల ఆవరణలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్ మరియు ప్రజ్వల్ సంస్థ సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాట్రపల్లి గ్రామంలో శనివారం 105 తెల్ల జాతి పశువులకు, 60 నల్లజాతి జీవాలకు గాలికుంటు వ్యాధి నివారణ చేశారు.ప్రజ్వల్ సంస్థ ప్రతినిధి డి రవిచందర్ మాట్లాడుతూ మూగజీవాలు జీవాలు అవి అనుభవించే బాధలు చెప్పలేవని, ముందుగానే రైతులు పశువులకు నివారన టీకాలు వేసుకొని పశువులలో రక్షించుకోవాలని, రైతులు ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్త పడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది సిహెచ్ రమేష్ బాబు, విఎల్ఓ పి రవి, జెవిఓ ఎన్ సదానందం,వి ఏ వంకుడోతు ధన్ సింగ్, రైతులు వంకుడోతు బాబు సింగ్, మీసరగండ్ల స్వామి, సంపత్, జనగాం మొగిలి, పెద్దపల్లి పాణి, ఒంటేరు ప్రసాద్, నవయుగ సొసైటీ డైరెక్టర్ ఒంటేరు రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు నో చెప్పు మంచి జీవితాన్ని గడుపు

## - కొత్తగూడ ఏఎస్ఐ సదానందం



కొత్తగూడ అక్టోబర్ 25 (మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని ట్రైబల్ మోడల్ స్పోర్ట్స్ స్కూల్లో పోలీసు అమరవీరుల వారోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం మాట్లాడుతూ. మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, మాదకద్రవ్యాల రహితంగా ఉండటం యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం చట్టవిరుద్ధం మాత్రమే కాదు, ఇది మీ శారీరక, మానసిక ఆరోగ్యానికి కూడా హాని కలిగిస్తుంది. మీరు దానికి బానిసలైతే మాదకద్రవ్యాల అధిక మోతాదు వల్ల చనిపోవచ్చు. మాదకద్రవ్యాల వ్యతిరేక యోధులుగా మారాలని కోరారు.మాదకద్రవ్యాలు మానసిక, శారీరక ఆరోగ్యాన్ని దెబ్బతీసి జీవితాలను నాశనం చేస్తాయి. మీలో ప్రతి ఒక్కరూ కనీసం 10 మంది ఇతరులకు సందేశాన్ని వివరించాలని తెలిపారు. మాదకద్రవ్యాలకు నో చెప్పు మంచి జీవితాన్ని గడుపు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎ.కృష్ణ, సుఖేందర్, ఉపాధ్యాయులు సుబ్బారావు, డాక్టర్ వీరాస్వామి, రాజమ్మ, వెంకటయ్య, పాపయ్య, శ్రీనివాసులు, విజయలక్ష్మి, దేవేందర్, పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ట్యాంక్ లో పడి వ్యక్తి మృతి



లింగాలఘణపూర్ అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : లింగాలఘణపురం మండల కేంద్రం పటేల్ గూడెం గ్రామంలో ట్యాంక్లో ఒక వ్యక్తి మృతదేహం లభ్యం అయింది మరణించిన వ్యక్తి పేరు అనంతోజు ప్రశాంత్ వయస్సు 23 సంవత్సరాలు వృత్తిరీత్యా కార్పెంటర్ రాజపేట మండలం యాదాద్రి జిల్లా పటేల్ గూడెం లోనీ తన సోదరి ఇంటికి వచ్చి ప్రమాదవశాత్తు ట్యాంకర్ లో పడి చనిపోయాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని జనగాం ఏరియా ఆసుపత్రికి తరలించారు.